


ప్రజా చైతన్యమే...

# లక్ష్యం

తెలుగు దినపత్రిక

లక్ష్యం సమస్యమీది...! పరిష్కారం మాది..!
'లక్ష్యం దిన పత్రిక' పాఠకుల అభిరుచి మేరకు ఓ వినుత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టనుంది.
మీ ప్రాంత అభివృద్ధి నేపథ్యంలో వెనుకబాటుతనానికి కారణాలు ఫోటోతో ఒక చిన్న కామెంట్ పెడితే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆయా ప్రాంత 'లక్ష్యం' పాత్రికేయ బృందం పరిశీలించి వార్త రూపంలో పత్రికాముఖంగా సమస్యను రాజకీయ, అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార దిశగా కృషి చేస్తుంది.
ప్రజాచైతన్యమే లక్ష్యం గా ....
మీ ముందుకు వస్తున్నది. ఇంక ఎందుకు ఆలస్యం..!
సంప్రదించవలసిన మొబైల్ నెంబర్స్ :
కె. శ్యామ్ రీజనల్ మేనేజర్, సెల్: 6304220819
లక్ష్యం గ్రూప్ ఆఫ్ మీడియా
జె.మోహన్ జనరల్ మేనేజర్, సెల్: 7093410700

ఎడిటర్ ఇన్ చీఫ్-మధుసూదనరావు చల్లా
Cell : 6302222748, 9492569010
Simultaneously circulated in Amaravathi, Hyderabad, Vijayawada, Nellore, Ongole, Guntur, Krishna, Chittoor, Kadapa & all Districts of Andhra Pradesh & Telangana.
సంపుటి:1 సంచిక:272 మంగళవారం,25-11-2025 పేజీలు : 8 వెల: 3/-
LEGAL AFFAIRS
All legal Affairs About Lakshyam Telugu Daily, Should be filled in Guntur Courts Only

## సమగ్ర సమాచారంతో

# స్మార్ట్ ఫ్యామిలీ కార్డ్


2లో

- ఆర్టీజీఎస్ డేటా లేక్‌తో కుటుంబం, వ్యక్తుల వివరాల సేకరణ
- ప్రభుత్వ పథకాలు, పౌర సేవల పర్యవేక్షణకు ఒకటే కార్డ్

### ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్మెంట్ సిస్టంపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష

అమరావతి, నవంబరు 24 (లక్ష్యం ప్రత్యేక ప్రతినిధి) : రాష్ట్రంలో ప్రతీ కుటుంబం ఒక యూనిట్‌గా ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్మెంట్ సిస్టంను అమలు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. కుటుంబ సాధికారిత కోసం ఈ వ్యవస్థను వినియోగించాలని సీఎం సూచించారు. సోమవారం సచివాలయంలో ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్మెంట్ సిస్టంపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, అందిస్తున్న పౌర సేవల్ని, ప్రభుత్వ శాఖల వద్ద ఉన్న సమాచారాన్ని క్రోడీకరించి పర్యవేక్షించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. దీనికి సంబంధించి స్మార్ట్ ఫ్యామిలీ కార్డును జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. రియల్ టైమ్ గవర్నెన్స్ నిర్వహిస్తున్న డేటా లేక్ ద్వారా సమాచార సేకరణ జరగాలని సీఎం సూచించారు. రాష్ట్రంలోని 1.4 కోట్ల కుటుంబాలకు జూన్ నాటికి క్యూఆర్ కోడ్‌తో కూడిన ఫ్యామిలీ కార్డును జారీ చేయాలన్నారు. 25 రకాల వివరాలతో పాటు పీ4 లాంటి అంశాలను అందులో చేర్చాలని సీఎం అధికారులకు సూచించారు. ఆర్టీజీఎస్ వద్ద ఉన్న సమాచారాన్ని ప్రామాణికంగా తీసుకుని ఇతర ప్రభుత్వ శాఖలు వినియోగించుకోవాలన్నారు. స్టాటిక్ డేటా, డైనమిక్ డేటా వివరాలను కూడా ఎప్పటికప్పుడు నమోదు చేసేలా చూడాలన్నారు. వాక్సినేషన్, ఆధార్, ఎఫ్‌బీఎంఎస్ ఐడీ, కుల ధృవీకరణ, పౌష్టికాహారం, రేషన్ కార్డు , స్కాలర్‌షిప్, పెన్షన్లు సహా వేర్వేరు ప్రభుత్వ పథకాలు, సేవలకు సంబంధించిన వివరాలన్నీ ఈ కార్డు ద్వారా ట్రాకింగ్ జరిగేలా చూడాలని సీఎం అన్నారు. కేవలం పెన్షన్లు, రేషన్ వంటి పథకాల వివరాలకు మాత్రమే ఈ ఎఫ్‌బీఎంఎస్ వ్యవస్థను పరిమితం చేయొద్దని, పౌరులకు చెందిన అన్ని వివరాలనూ నమోదు చేసేలా ఈ కార్డు ఉండాలని ముఖ్యమంత్రి సూచనలు జారీ చేశారు. సుపరిపాలనలో భాగంగా ఈ కార్డు ద్వారా అర్హులైన వారందరికీ పథకాలు అందించటంతో పాటు సులభంగా పౌర సేవలు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని సీఎం పేర్కొన్నారు. కొన్ని పథకాలకు లబ్దిదారుల ఎంపికలో ఎదురవుతున్న సవాళ్లు కూడా ఈ వ్యవస్థ ద్వారా పరిష్కారం అవుతాయని అన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో స్వర్ణాంధ్ర విజన్ యూనిట్ ద్వారా కుటుంబ వివరాలు ఎప్పటికప్పుడు అప్డేట్ అయ్యేలా చూడాలని సీఎం సూచనలు ఇచ్చారు. ఫ్యామిలీ కార్డును స్మార్ట్ కార్డుగా జారీ చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఒకే కార్డు ద్వారా పౌరులు అన్ని ప్రభుత్వ సేవల్ని, పథకాలను అందేలా చూడాలని స్పష్టం చేశారు. ఆధార్ సహా అన్ని వివరాలూ ఈ ఒక్క కార్డు ద్వారానే తెలిసేలా రూపొందించాలని ముఖ్యమంత్రి సూచించారు. 2026 జనవరి నాటికి పూర్తి సమాచారాన్ని క్రోడీకరించి జూన్‌లోగా కార్డులు పంపిణీ చేసేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సమీక్షకు సీఎస్ కె. విజయానంద్, ఆర్థిక, వైద్యారోగ్య, గ్రామవార్డు సచివాలయ, పురపాలక, ప్లానింగ్ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## నేడు తెలంగాణాలో

# వడ్డీలేని రుణాలపంపిణీ

- 3.50 లక్షల మహిళా సంఘాలకు రూ. 304 కోట్ల రుణాలు
- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడి


2లో

హైదరాబాద్, నవంబర్ 24 (లక్ష్యం ప్రత్యేక ప్రతినిధి ) : రాష్ట్రంలోని 3 లక్షల 50 మహిళా స్వయం సహాయక సంఘాల మహిళలకు రూ. 300.40 కోట్ల వడ్డీలేని రుణాలను రేపు పంపిణీ చేయనున్నట్టు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు తెలియచేసారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ చీరెల పంపిణి పురోగతి, రాష్ట్రంలోని అన్ని నియోజక వర్గాల్లో వడ్డేలేని రుణాల పంపిణీ అంశంపై ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క, సి.ఎస్ రామకృష్ణారావు జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. రాష్ట్ర పంచాయితీ రాజ్, మహిళా సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ములుగు జిల్లా నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ,

## ప్లాస్టిక్ వ్యర్థాలను డిస్పోజ్ చేసేందుకు

# త్వరలో విధాన నిర్ణయం

- సర్క్యులర్ ఎకానమీ విధానాలను ప్రమోట్ చేయాలి
- స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానానికి తగ్గట్టుగా అనుమతులివ్వాలి
- పొల్యూషన్ కంట్రోల్ బోర్డుపై సమీక్షలో సీఎం చంద్రబాబు

**అమరావతి, నవంబర్ 24 (లక్ష్యం ప్రత్యేక ప్రతినిధి) :** అన్ని రకాల ప్లాస్టిక్ వ్యర్థాలను డిస్పోజ్ చేసేందుకు ఓ విధాన నిర్ణయం తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డుతో సహా వివిధ శాఖల అధికారులతో సోమవారం రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ...'రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో కాలుష్యాన్ని నెట్ జీరో స్థాయికి తగ్గించాలి. గాలి, నీరు, ఇండస్ట్రీయల్ వేస్ట్, బయో వేస్ట్, ప్లాస్టిక్ వేస్ట్ వంటి వాటిల్లో వివిధ రకాల అధ్యయనం చేయాలి. ఇందు కోసం టెక్నాలజీని వినియోగించాలి. ఎవరైనా నియమాలను అతిక్రమిస్తే... సదరు సంస్థలు.. వ్యక్తులకు ముందుగా హెచ్చరికలు జారీ చేసి ఆ తర్వాత చర్యలు తీసుకోవాలి. ఇక ప్రత్యేకంగా ప్లాస్టిక్ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ వినియోగం తగ్గించేలా అర్బన్, రూరల్ ప్రాంతాల్లో ప్రత్యేక చర్యలు తీసుకోవాలి. వివిధ వ్యర్థాలను సర్క్యులర్ పాలసీకి అనుసంధానం చేయాలి. ఇక ప్రత్యేకంగా బయో వేస్ట్ డిస్పోజల్స్ విషయంలో ఏ మాత్రం అలక్ష్యం వహించవద్దు. మొత్తంగా 15,526 హెల్త్ కేర్ ఫెసిలిటీస్ ఉన్నాయి... వీటి ద్వారా వచ్చే బయో వ్యర్థాలను 48 గంటల్లోగా డిస్పోజ్ చేయాల్సిందే. దీన్ని కచ్చితంగా పాటించాలి. పర్యవేక్షణకు టెక్నాలజీని... సీసీ టీవీలను వినియోగించాలి' అని ముఖ్యమంత్రి 2లో

## ఆరోగ్యాంధ్ర సాకారానికి అంతర్జాతీయ నిపుణులతో ఉన్నత స్థాయి కమిటీ

- సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపకల్పన లక్ష్యం
- వచ్చేనెల ముఖ్యమంత్రి అధ్యక్షతన కమిటీ తొలి సమావేశం


2లో

**అమరావతి, నవంబర్ 24 (లక్ష్యం ప్రత్యేక ప్రతినిధి) :** బహుముఖ వ్యూహాలతో ఆరోగ్యాంధ్రప్రదేశ్ లక్ష్యంగా జరుగుతున్న ప్రయత్నాలను సమీక్షించి, సమగ్ర కార్యాచరణ ప్రణాళికను రూపొందించడానికి రాష్ట్ర ప్రభుత్వం 10 మంది ప్రముఖ అంతర్జాతీయ నిపుణులతో ఉన్నత స్థాయి సలహా మండలిని నియమించింది. ఈ మేరకు రాష్ట్ర వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ ముఖ్యమంత్రికి పంపిన ప్రతిపాదనలను చంద్రబాబు సోమవారం ఆమోదించారు. రాష్ట్ర ప్రజలకు సంపూర్ణ ఆరోగ్య రక్షణ లక్ష్యంగా, 2047 నాటికి ఆరోగ్యాంధ్రప్రదేశ్ సాధనకు ముఖ్యమంత్రి విజన్ డాక్యుమెంట్ విడుదల చేసిన విషయం తెలిసిందే. ఈ దిశగా ఇప్పటికే ప్రయత్నాలు ప్రారంభమైయ్యాయి. అత్యధికంగా ప్రజల అనారోగ్యానికి కారణమవుతున్న 10 వ్యాధులకు సంబంధించి ఒక్కో వ్యాధికి అడ్వయిజరీ గ్రూపు ఏర్పాటు చేశారు.

## ఐ.ఎస్.జగన్నాథపురంలో

# మ్యాజిక్ డ్రెయిన్ పరిశీలించిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్


2లో

**ఏలూరు నుండి లక్ష్యం ప్రతినిధి, నవంబర్ 24 :** ఏలూరు జిల్లా పర్యటనలో భాగంగా ఐ.ఎస్. జగన్నాథపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన మ్యాజిక్ డ్రెయిన్ ను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పరిశీలించారు. డ్రెయిన్ నిర్మాణంలో ఎన్ని పొరలు ఉంటాయి..? ఎంత లోతులో నిర్మించారు..? తదితర వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. డ్రెయిన్ ను ఆనుకుని ఉన్న ఇంటి నుంచి ఒక బిందె నీటిని వంపి పని తీరుని పరిశీలించారు. రూ. 77,173 నిర్మాణ వ్యయంతో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా కేవలం మూడు రోజుల్లో ఈ డ్రెయిన్ నిర్మాణం పూర్తి చేసినట్టు అధికారులు తెలియజేశారు. పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో పల్లెల్లో మురుగు నీటి నిర్వహణ మెరుగుపర్చేందుకు ఈ మ్యాజిక్ డ్రెయిన్ వ్యవస్థను తీసుకువచ్చారు. మలి విడత పైలెట్ ప్రాజెక్ట్ లో భాగంగా ఐ.ఎస్.జగన్నాథపురంలో నిర్మించిన మ్యాజిక్ డ్రెయిన్ ను పరిశీలించిన శ్రీ పవన్ కళ్యాణ్ గారు పని తీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా మిగతా గ్రామాల్లో కూడా దశలవారీగా అమలు చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

## వక్ఫ్ ఆస్తుల నమోదుకు గడువు పెంచాలని

# కేంద్రానికి విజ్ఞప్తి

- కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు కు సిఎం చంద్రబాబు లేఖ
- మంత్రి ఎన్ఎండి ఫరూక్ కృతజ్ఞతలు


2లో

అమరావతి, నవంబరు 24 (లక్ష్యం ప్రత్యేక ప్రతినిధి) : రాష్ట్రంలోని వక్ఫ్ ఆస్తుల వివరాలను సెంట్రల్ పోర్టల్ లో నమోదు కోసం గడువు పొడిగించాలని కోరుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాలు, మైనారిటీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు కు లేఖ వ్రాసారు.వక్ఫ్


2లో

# దివికేగిన బాలివుడ్ నటుడుధర్మేంద్ర

- పంజాబ్ పల్లెటూరి నుంచి బాలీవుడ్ కిరీటం వరకు
- ధర్మేంద్ర అసాధారణ ప్రస్థానం..!

## అమ్మ కోలుకుంటోంది..!

- **ఎంపి డాక్టర్ సి.ఎం. రమేష్ వెల్లడి**
- **మీడియాలో వచ్చిన వార్తలపై మనస్తాపం**

అనకాపల్లి, నవంబర్ 24 (లక్ష్యం ప్రత్యేక ప్రతినిధి) : అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సీ.ఎం.రమేష్ తల్లి హైదరాబాద్‌లోని యశోద హాస్పటల్‌లో వైద్యుల పర్యవేక్షణలో చికిత్స కొనసాగుతుండగా.. ఆదివారం ఆమె మృతిచెందాన్ని వార్తలను ఎంపి డాక్టర్ సి.ఎం. రమేష్ ఖండించారు. ఈ మేరకు ఎంపి రమేష్ సోమవారం అధికారిక ప్రకటన విడుదల చేశారు. నా తల్లి చింతకుంట రత్నమ్మ గారికి ప్రస్తుతం హైటెక్ సిటీ యశోద హాస్పిటల్‌లో వైద్యుల పర్యవేక్షణలో చికిత్స కొనసాగుతోంది. కొన్ని వార్త పత్రికల్లో, వాట్సాప్ గ్రూపుల్లో ప్రచారం అవుతున్న 'తల్లి గారు స్వర్గస్తులయ్యారు' అనే వార్త పూర్తిగా అవాస్తవం, నిరాధారం. దయచేసి ఎవరూ అలాంటి తప్పుడు సమాచారాన్ని నమ్మవద్దని, ప్రచారం చేయవద్దని మనవి. తల్లి గారి ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నప్పటికీ, ఆమెకు నిరంతరం వైద్యులు చికిత్స అందిస్తున్నారు. మా కుటుంబం తరపున అందరూ చేస్తున్న ప్రార్థనలకు హృదయపూర్వక ధన్యవాదాల అని డాక్టర్ సి.ఎం. రమేష్ ఆ ప్రకటనలో విడుదల చేశారు.

## సీఎం చంద్రబాబు చర్యలతో

# వక్ఫ్ ఆస్తుల రక్షణ

- ఉమ్మీద్ పోర్టల్ గడువు పొడిగింపు పై కేంద్ర మంత్రికి చంద్రబాబు లేఖ
- 14 వేలకు పైగా ఉన్న ఆస్తుల డిజిటలైజేషన్ కు వక్ఫ్ బోర్డ్ సిద్ధం
- రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్

**అమరావతి, నవంబర్ 24 (లక్ష్యం ప్రత్యేక ప్రతినిధి) :** ఉమ్మీద్ చట్టం అమలు ప్రారంభ దశలో ముతవల్లిల నిరసన, న్యాయపరమైన అనిశ్చితి అలాగే ఉమ్మీద్ పోర్టల్ లో నెలకొన్న సాంకేతిక సమస్యల వలన ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న 4,748 రిజిస్టర్డ్, 10 వేల కి పైగా అన్‌రిజిస్టర్డ్ వక్ఫ్ ఆస్తుల


2లో

డిజిటైజేషన్ ప్రక్రియ తీవ్రంగా నెమ్మదించిందని ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ తెలిపారు.


2లో

# మాట నిలబెట్టుకున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

## శ్రీ లక్ష్మీ నరసింహస్వామిని

### దర్శించుకున్న ఉప ముఖ్యమంత్రి పవన్

- **పుష్పార్చనలతో ప్రత్యేక పూజలు**
- **ఆలయ స్థల పురాణం పుస్తకం ఆవిష్కరణ**

**ఏలూరు నుండి లక్ష్యం ప్రత్యేక ప్రతినిధి, నవంబర్ 24 :** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సోమవారం ఏలూరు జిల్లా ఐ.ఎస్. జగన్నాథపురంలోని శ్రీ కనకవల్లీసహిత లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకొని, పుష్పార్చనలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయం వద్ద పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసేందుకు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి, ఏలూరు జిల్లా ఇంఛార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ తో కలసి కొండకు వచ్చారు. ఆలయానికి విచ్చేసిన సందర్భంలో తొలుత పవన్ కళ్యాణ్ కు ఛైర్మన్ రాజబహదూర్ నివృతరావు, ఈఓ వి.ఎస్.ఎన్. మూర్తి ఆధ్వర్యంలో వేదపండితులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఆలయం చుట్టూ ప్రదక్షణ చేసి గర్భాలయంలో స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం వేద పండితులు ఆశీర్వచనాలు అందించి, తీర్థ ప్రసాదాలు, స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఐ.ఎస్. జగన్నాథపురం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయ స్థల పురాణం పుస్తకాన్ని ఆవిష్కరించారు. పవన్ కళ్యాణ్ తో పాటు శాసన సభలో ప్రభుత్వ విప్ లు బొలిశెట్టి శ్రీనివాస్, బొమ్మిడి నాయకర్, ఎమ్మెల్యేలు మద్దిపాటి వెంకట రాజు, చిర్రి బాలరాజు, బడేటి రాధాకృష్ణ, పత్సమట్ల ధర్మరాజు, పులపర్తి రామాంజ నేయులు, 2లో

## హైకోర్టు న్యాయమూర్తుల గ్రాట్యూటీ పరిమితి పెంపు

## రూ.20 లక్షల నుండి 25 లక్షలకు పెంచుతూ

# ఉత్తర్వులు జారీ




అమరావతి, నవంబరు 24 (లక్ష్యం ప్రత్యేక ప్రతినిధి) : భారత ప్రభుత్వపు కేంద్ర న్యాయశాఖ లేఖను అనుసరించి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తులకు గ్రాట్యూటీ పరిమితిని పెంచుతూ రాష్ట్ర న్యాయశాఖ ఉత్తర్వులు జారీ చేసినట్లు రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ సోమవారం తెలిపారు. 1.1.2014 నుండి గ్రాట్యూటీ మొత్తాన్ని రూ.20 లక్షలు నుండి రూ.25 లక్షలుకు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసినట్లు మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు.

ప్రజా చైతన్యమే...
లక్ష్యం
తెలుగు దినపత్రిక

మంగళవారం,25-11-2025

# ఐ.ఎస్.జగన్నాథపురంలో మ్యాజిక్ డ్రెయిన్ పరిశీలించిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

(మొదటిపేజీ తరువాయి )

### మ్యాజిక్ డ్రెయిన్ - ముఖ్యాంశాలు

- మురుగునీటి సమస్యలకు తక్కువ ఖర్చుతో మెరుగైన పరిష్కారం.
- దుర్వాసనలు, దోమల పెరుగుదల, కాలుష్యం, రోడ్లపై నీరు నిల్వ ం ఇవన్నీ తగ్గించే వ్యవస్థ.
- సిమెంట్ డ్రెయిన్ 1 కి.మీ. ఖర్చు: రూ.50 లక్షలుబీ మ్యాజిక్ డ్రెయిన్ 1 కి.మీ. ఖర్చు: రూ.7.5 లక్షలు మాత్రమే
- మూడు పొరల ఫిల్టర్ వ్యవస్థ,
- ప్రతి 50 మీటర్లకు ఒక సోక్ పిట్ ఏర్పాటు.
- మురుగునీరు భూమిలో ఇంకిపోయి భూగర్భ జలాల మట్టం పెరుగుతుంది.
- భారీ వర్షాల్లో రోడ్లపై నీరు నిల్వ కాకుండా రక్షణ కల్పిస్తుంది.
- నందిగామ (సోమవరం) పైలట్ ప్రాజెక్ట్ విజయం సాధించింది.
- ఫలితాల ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా 106 గ్రామాల్లో అమలు.
- పుణ్యక్షేత్రం కావడంతో ఐ.ఎస్. జగన్నాథపురంలో పనులు ప్రాధాన్యంగా చేపట్టడం జరిగింది.
- ద్వారక తిరుమల మండలంలోని అన్ని గ్రామాల్లో కూడా అమలు జరుగుతోంది.

# సీఎం చంద్రబాబు చర్యలతో వక్ఫ్ ఆస్తుల రక్షణ

(మొదటిపేజీ తరువాయి )

ప్రస్తుత గడువుతో వేలాది వక్ఫ్ ఆస్తుల డేటా అప్‌లోడ్ పూర్తి చేయడం కష్టంగా మారిందని ఆయన పేర్కొన్నారు. ఈ నెమ్మదింపుతో ముస్లిం సమాజంలో ఆందోళన పెరిగిందని తెలిపారు. ఈ మొత్తం పరిస్థితిని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు నివేదించగానే ఆలస్యం చేయకుండా ఉమ్మీద్ పోర్టల్ అప్లోడ్ గడువును మరో 12 నెలలు పొడిగించమని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు జీ కి లేఖ రాశారని వివరించారు. చంద్రబాబు వేగవంతమైన నిర్ణయం వక్ఫ్ ఆస్తుల రక్షణపై రాష్ట్ర ప్రభుత్వ స్పష్టమైన, కట్టుదిట్టమైన ధోరణిని చూపుతుందని తెలిపారు. వక్ఫ్ ఆస్తుల డిజిటైజేషన్ ప్రక్రియ ఎలా జరుగుతుందో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిత్యం పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. ఏ ఒక్క ఆస్తి డేటా కూడా మిస్ కాకుండా అన్నీ వివరాలను కచ్చితంగా నమోదు చేస్తున్నామని తెలిపారు. వక్ఫ్ ఆస్తులు ఒక తరానికి చెందినవి కాదని తరతరాలకు రక్షించాల్సిన విశ్వాస సంపదని, వాటి రక్షణ తమ కర్తవ్యమే కాదు కట్టుబాటు అని అన్నారు. మొత్తం 14 వేలకు పైగా ఉన్న వక్ఫ్ ఆస్తుల డిజిటైజేషన్‌ను పూర్తి చేసి భద్రపరచడానికి వక్ఫ్ బోర్డు సిద్ధంగా ఉందని అన్నారు.ద

# శ్రీ లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకున్న ఉప ముఖ్యమంత్రి పవన్

(మొదటిపేజీ తరువాయి )

జనసేన జిల్లా అధ్యక్షులు కొటికలపూడి గోవిందరావు, డీసీఎంఎస్ ఛైర్మన్ చాగంటి మురళీ కృష్ణ, ఆర్టీసీ జోనల్ ఛైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, జిల్లా కలెక్టర్ శ్రీమతి వెట్రి సెల్వి, ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ తదితరులు స్వామి వారిని దర్శించుకున్న వారిలో ఉన్నారు.

**పొంగుటూరు - లక్కవరం రోడ్డు పరిశీలన రూ.1.5 కోట్లతో 6.5 కిమీ రోడ్డు నిర్మాణం**

ఐ.ఎస్. జగన్నాథపురం పర్యటనలో భాగంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇటీవల మరమ్మతులు చేపట్టిన పొంగుటూరు - లక్కవరం రోడ్డును పరిశీలించారు. గత ఏడాది పవన్ కళ్యాణ్ పర్యటనకు వచ్చిన సందర్భంలో ఈ రహదారి పూర్తిగా గుంతలతో నిండి ఉంది. ప్రజల నుంచి వచ్చిన వినతి మేరకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని రోడ్డుకు మరమ్మతులు చేయించారు. పొంగుటూరు నుంచి లక్కవరం మధ్య 6.5 కిలోమీటర్ల, రూ. 1.5 కోట్లతో చేపట్టిన పనులు పూర్తి కావడంతో పర్యటనలో భాగంగా రాజవరం వద్ద పౌరసరఫరాల శాఖ మంత్రి మనోహర్ తో కలసి రోడ్డును పరిశీలించారు.

# నేడు తెలంగాణాలో వడ్డీలేని రుణాలపంపిణీ

(మొదటిపేజీ తరువాయి )

రాష్ట్రంలో మూడవ విడత వడ్డీ లేని రుణాలను 25 వ తేదీ మంగళవారం నాడు ఉదయం 11 గంటలకు రాష్ట్రంలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసే కార్యక్రమంలో పంపిణీ చేయనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధిత శాసన సభ్యులు, ప్రజా ప్రతినిధులు తప్పక హాజరయ్యే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా పంపిణీ చేస్తున్న ఈ వడ్డీ లేని రుణాలతో మహిళల్లో ఒక ధైర్యం, నమ్మకం, ఆత్మ విశ్వాసం ఏర్పడిందని అన్నారు. ఈ వడ్డీ లేని రుణాల మొత్తం నేరుగా మహిళల బ్యాంకు ఖాతాలో జమ అవుతున్నందున ఎవరెవరికి ఎంత మొత్తం అందిందో సభ్యులకు స్పష్టంగా తెలియ చేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన ఇందిరమ్మ చీరాల పంపిణీ కార్యక్రమ అద్భుతంగా సాగుతోందని, ఈ చీరాల నాణ్యత, డిజైన్ల పట్ల మహిళలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర పంచాయితీ రాజ్, మహిళాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ, తమకి నాణ్యమైన ఇందిరమ్మ చీరలను అందించడం పట్ల రాష్ట్రం లోని మహిళలందరూ సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. నాణ్యమైన చీరాలను అందయించడంతో పాటు పెద్ద ఎత్తున వడ్డీ లేని రుణాలను కూడా అందించడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు మాట్లాడుతూ, జిల్లాల్లో ఇందిరమ్మ చీరల పంపిణీని వేగవంతంగా పంపిణీ చేయడంపట్ల జిల్లా కలెక్టర్లను అభినందించారు. త్వరిత గతిన ఈ చీరలను పూర్తిగా పంపిణీ చేయాలనీ ఆదేశించారు. రేపు, మంగళవారం అన్ని నియోజక వర్గాల్లో నిర్వహించే వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమానికి సంబంధిత జిల్లాల ఇంచార్జి మంత్రులు, జిల్లా నుండి ప్రాతినిధ్య వహించే మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులందరినీ ఆహ్వానించాలని స్పష్టంచేశారు. రాష్ట్రంలో లక్ష మంది విద్యార్థులకు ప్రీ-మెట్రిక్ స్కాలర్షిప్స్ నిధులు విడుదల చేయడం జరిగిందని, ఈ స్కాలర్షిప్స్ లను సమర్థవంతంగా పంపిణీ చేయడాని మీ జిల్లాల్లో వెల్ఫేర్ విభాగాల అధికారులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, జ్యోతి బుద్ధా ప్రకాష్, హౌసింగ్ ఎం.డి గౌతమ్, సెర్ప్ సి.ఈ.ఓ దివ్య, పంచాయితీ రాజ్ కమీషనర్ సృజన లు పాల్గొన్నారు.

# వక్ఫ్ ఆస్తుల నమోదుకు గడువు పెంచాలని కేంద్రానికి విజ్ఞప్తి

(మొదటిపేజీ తరువాయి )

ఆస్తి వివరాలను సెంట్రల్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయడానికి గడువు డిసెంబర్ 5వ తేది తో ముగియనున్నది. రాష్ట్రంలో దాదాపు 4,748 రిజిస్టర్డ్, 10,000 దాకా అన్ రిజిస్టర్డ్ వక్ఫ్ ఆస్తులు ఉన్నాయని, ఇప్పటివరకు రాష్ట్ర వ్యాప్తంగా 3,100 ఆస్తులకు వివరాలను విజయవంతంగా అప్‌లోడ్ చేసినప్పటికీ, సాంకేతిక సమస్యలు, స్టేక్ హోల్డర్ల సమస్యల కారణంగా పురోగతికి క్షేత్రస్థాయిలో ఇబ్బందులు కలగడం జరుగుతున్నదని లేఖలో సీఎం చంద్రబాబు వివరించారు.ఆస్తుల నమోదు ప్రక్రియ వేగం పుంజుకున్నప్పటికి డిసెంబర్ 5వ తేదీ నాటికి అన్ని రిజిస్టర్డ్, రిజిస్టర్ కాని ఆస్తులకు సంబంధించిన మిగిలిన అప్‌లోడ్ పనిని పూర్తి చేయడం కోసం గడువు సరిపోదని వెల్లడించారు.ఈ గడువును దాటితే ఇది వక్ఫ్ ఆస్తుల చట్టపరమైన అంశాలపై ప్రభావం చూపుతుందనే ఆందోళన వాటాదారులలో ఉందని పేర్కొన్నారు. వక్ఫ్ ఆస్తుల రక్షణకు 100 శాతం చర్యల కోసం, ఖచ్చితమైన డిజిటలైజేషన్ ప్రక్రియ పూర్తి చేయడానికి ప్రస్తుత గడువును 12 నెలలు పొడిగించాలని సీఎం చంద్రబాబు కేంద్ర మంత్రికి రాసిన లేఖలో కోరారు. వక్ఫ్ ఆస్తుల రక్షణను దృష్టిలో పెట్టుకుని మరో ఏడాది పాటు గడువు పెంపు కోసం లేఖ రాసిన సీఎం చంద్రబాబుకు మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ కృతజ్ఞతలు తెలిపారు.

# ఆరోగ్యాంధ్ర సాకారానికి అంతర్జాతీయ నిపుణులతో ఉన్నత స్థాయి కమిటీ

(మొదటిపేజీ తరువాయి )

వ్యాధుల వారీగా ప్రణాళికలను రూపొందించి ఆయా వ్యాధుల భారాన్ని తగ్గించడానికి కృషి జరుగుతోంది. ఆధునిక సాంకేతికతో మెరుగైన వైద్య సేవల్ని అందించడానికి గేట్స్ ఫౌండేషన్, టాటా ఎండి, ఐఐటి చెన్నై తోపాటు స్వస్థి వంటి సంస్థల భాగస్వామ్యంతో పలు ప్రణాళికలు అమలవుతున్నాయి. వీటికి అదనంగా పలు ఇతర కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత ఆరోగ్య పథకాలు నడుస్తున్నాయి. ఈ ప్రణాళికల అమలు, ఫలితాలను సమీక్షిస్తూ ఆరోగ్యాంధ్ర సాధన దిశగా ఒక సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించడానికి 10 మందితో కూడిన ఉన్నతస్థాయి నిపుణుల సలహా మండలి ఏర్పాటుకు ముఖ్యమంత్రి అంగీకరించారు.

### నిపుణుల సలహా మండలి బాధ్యతలు

ప్రపంచ వ్యాప్త విధానాలు, అనుభవాలు, సాంకేతిక నైపుణ్యం, వ్యూహ రచనల మేళవింపుతో రాష్ట్రాన్ని ఆరోగ్య రంగంలో అగ్ర స్థానంలో నిలపడానికి సలహా మండలి చేపట్టాల్సిన బాధ్యతలను ప్రభుత్వం ఈ క్రింది విధంగా స్పష్టంగా పేర్కొంది.

1) స్వర్ణాంధ్ర విజన్-2047 మేరకు రాష్ట్ర ప్రజలకు పూర్తి ఆరోగ్యం మరియు ఆహ్లాదం కల్పించేందుకు సమగ్ర ప్రణాళిక రూపకల్పన

2) మాతాశిశు ఆరోగ్య పరిరక్షణ మరియు అసంక్రమిక(ఎన్సీడీ) వ్యాధుల నిర్మూలనకు అవసరమైన సృజనాత్మకత(ఇన్నొవేషన్)తో కూడిన, విస్తృత స్థాయిలో అమలు చేయగలిగిన మార్గాలను సూచించడం

3) వివిధ పథకాల పటిష్ట సమన్వయం కోసం సాంకేతికత ఆధారంగా లక్ష్యంగా చేపట్టాల్సిన చర్యల్ని సూచించడం

4) రాష్ట్రాన్ని జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో గ్లోబల్ హెల్త్ హబ్ గా రూపొందించడం

### వచ్చే నెలలో తొలి సమావేశం

డిసెంబరు మధ్యలో ఈ ఉన్నత స్థాయి అంతర్జాతీయ నిపుణుల సలహా మండలి మొదటి సమావేశం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో జరగనుంది. ఈ సమావేశంలో ఆరోగ్యాంధ్రప్రదేశ్ లక్ష్యానికి సంబంధించి వివిధ అంశాలపై విస్తృత స్థాయిలో చర్చలు జరుగుతాయి. సలహా మండలి ఏడాదిలో కనీసం రెండు సార్లు సమావేశం కావాల్సి ఉంటుంది. అవసరాల మేరకు అదనపు సమావేశాలు నిర్వహించుకోవచ్చు.

సలహా మండలి సభ్యులు

1. సర్ పీటర్ పయట్, యుఎన్ ఎయిడ్స్ వ్యవస్థాపక ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్
2. డాక్టర్ సౌమ్య స్వామినాథన్, డబ్ల్యుహెచ్ఓ మాజీ ప్రధాన శాస్త్రవేత్త
3. ప్రొఫెసర్ ఇక్ ఇంగ్ టేవ్, డీన్ ఆఫ్ పబ్లిక్ హెల్త్, సింగపూర్ విశ్వవిద్యాలయం
4. డాక్టర్ గగన్ దీప్ ఖాన్, డైరెక్టర్ , బిల్ అండ్ మిలిండా గేట్స్ ఫౌండేషన్
5. డాక్టర్ నాగేశ్వర్‌రెడ్డి, ఛైర్మన్ , ఎఐజి హాస్పిట్ హైదరాబాద్
6. ప్రొఫెసర్ మార్గరెట్ ఎలిజిబెత్ క్రుక్, హార్వర్డ్ స్కూల్ ఆఫ్ పబ్లిక్ హెల్త్
7. డాక్టర్ నిఖిల్ టాండన్, ప్రొఫెసర్ ఎయిమ్స్ న్యూఢిల్లీ
8. శ్రీ రిజ్వాన్ కొయిట, ఛైర్మన్ నేషన్ ఎక్రెడిటేషన్ బోర్డ్ ఫర్ హాస్పటల్స్(ఎన్ఎబిహెచ్)
9. శ్రీ శ్రీకాంత్ నాదముని, ఖోస్ల ల్యాబ్స్ వ్యవస్థాపకులు
10. మిస్ ఆర్తి అహుజా, ఐఎఎస్, కేంద్ర ప్రభుత్వ మాజీ కార్యదర్శి తదితరులు ఉన్నారు.

# మాట నిలబెట్టుకున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

**- శ్రీ లక్ష్మి నరసింహస్వామి ఆలయ అభివృద్ధి పనులకు శ్రీకారం**
**- రూ.8.7 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు**
**- ఆలయ విస్తరణకు 30 ఎకరాల భూమి కేటాయింపు**

(మొదటిపేజీ తరువాయి )

**ఏలూరు నుండి లక్ష్యం ప్రత్యేక ప్రతినిధి, నవంబర్ 24 :** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జిల్లా వాసులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు. గత పర్యటనలో ఏలూరు జిల్లా, ఐ.ఎస్. జగన్నాథపురం శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి దర్శనానికి వచ్చిన సందర్భంలో ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని, ఆలయ ప్రదక్షిణ మండప నిర్మాణంతోపాటు గ్రామం నుంచి కొండ పైకి వెళ్లేందుకు రోడ్డు నిర్మింపచేస్తానని హామీ ఇచ్చారు. ఆలయ అభివృద్ధి అంశాన్ని మంత్రివర్గం దృష్టికి తీసుకువెళ్లారు. ఆలయ అభివృద్ధికి ప్రత్యేక నిధుల కేటాయించాలని గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని కోరారు. ఇందుకు అనుగుణంగా ఆలయ అభివృద్ధికి రూ. 8.7 కోట్ల నిధులు ప్రభుత్వం నుంచి మంజూరు చేయించారు. ఆలయానికి అనుబంధంగా అభివృద్ధి పనులు చేపట్టేందుకు 30 ఎకరాల భూమిని ప్రభుత్వం నుంచి ఇప్పించారు. సోమవారం ఐ.ఎస్.జగన్నాథపురం పర్యటనలో భాగంగా జిల్లా ఇంఛార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ తో కలసి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారిని దర్శించుకున్న అనంతరం రూ. 3.5 కోట్ల దేవాదాయ శాఖ నిధులతో ఆలయ ప్రాంగణంలో నిర్మించనున్న ప్రదక్షణ మండపానికి, రూ. 3.7 కోట్ల పంచాయతీరాజ్ రోడ్ అసెట్స్ నిధులతో ఐ.ఎస్. జగన్నాథపురం గ్రామం నుంచి ఆలయానికి వెళ్లేందుకు నూతన రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేసి, శిలాఫలకాలు ఆవిష్కరించారు. దీంతో పాటు ఇప్పటికే ఆర్ అండ్ బి శాఖ సహాయంతో పొంగుటూరు, లక్కవరం మధ్య గోతుల మయంగా ఉన్న రహదారికి రూ.1.5 కోట్లతో మరమ్మతులు చేయించారు. ఏలూరు జిల్లా పర్యటనలో భాగంగా ఈ రహదారిని పరశీలించారు.

**30 ఎకరాల భూమి పత్రాలు ఆలయ అధికారులకు అందజేత**

శతాబ్దాల చరిత్ర కలిగిన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయాన్ని అభివృద్ధి చేసే దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గత పర్యటన సందర్భంగా ఆలయ పరిసరాల్లో అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రభుత్వం నుంచి భూమి ఇప్పిస్తానని మాటిచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం 30 ఎకరాల భూ కేటాయింపుకి సంబంధించిన పత్రాలు సోమవారం పవన్ కళ్యాణ్ ఆలయ అధికారులకు అందజేశారు. ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఉప ముఖ్యమంత్రికి చుట్టు పక్కల గ్రామాల ప్రజలు హర్షధ్వానాలతో ధన్యవాదాలు తెలియజేశారు.



**పూల వర్షం... హారతుల స్వాగతం**

అంతకు ముందు పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టేందుకు ఐ.ఎస్. జగన్నాథపురం వచ్చిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు ప్రజలు దారి పొడవునా పూల వర్షంతో స్వాగతం పలికారు. రాజవరం, యర్రంపేట, గవరవరం, ఐ.ఎస్. జగన్నాథపురం గ్రామాల్లో ఆడపడుచులు పవన్ కళ్యాణ్ కు హారతులతో స్వాగతం పలికారు. ప్రతి ఒక్కరికీ అభివాదం చేస్తూ ఆయన ముందుకు సాగారు. పలువురు తమ సమస్యలను తెలియచేసేందుకు ముందుకు రాగా వారి వద్దకు వెళ్ళి వినతి పత్రాలు స్వీకరించి, వివరాలు తెలుసుకున్నారు. తిరుగు ప్రయాణంలో పొలాల్లో పని చేసుకుంటున్న కూలీలను ఆప్యాయంగా పలకరించి, వారితో ఫొటోలు దిగారు.

# ప్లాస్టిక్ వ్యర్థాలను డిస్పోజ్ చేసేందుకు త్వరలో విధాన నిర్ణయం

(మొదటిపేజీ తరువాయి )

**ఎయిర్ క్వాలిటీని విశ్లేషించండి : సీఎం**


'ఎయిర్ క్వాలిటీని అన్ని కోణాల్లో విశ్లేషించాలి. ఎయిర్ క్వాలిటీ సిస్టం మానిటరింగ్ కోసం లేటెస్ట్ టెక్నాలజీని వినియోగించుకోవాలి. ఆ డేటాను అవేర్ %-% 2.0కు లింక్ చేయాలి. దీన్ని అవేర్-2.0 వ్యవస్థకు అనుసంధానం చేయాలి. ఇక స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను దృష్టిలో పెట్టాలి. ఈ మేరకు అనుమతులిచ్చేందుకు అవసరమైన మార్పులు చేపట్టాలి. రెడ్ జోన్ పరిధిలో ఉన్న పరిశ్రమలకు 12 రోజులు, ఆరెంజ్ జోన్ పరిధిలో ఉన్న పరిశ్రమలకు 10 రోజులు, గ్రీన్ జోన్‌లో ఉన్న పరిశ్రమలకు 3 రోజుల్లో అనుమతులు ఇవ్వాలి. సీవరేజీ ట్రీట్మెంట్ ప్లాంట్లు అన్నింటినీ త్వరగా అందుబాటులోకి తీసుకురావాలి. మైనింగ్ పొల్యూష్యన్ విషయంలోనూ ఫోకస్ పెట్టి చర్యలు చేపట్టాలి. రాబోయే రోజుల్లో కాలుష్యాన్ని కూడా అవేర్ లోకి తీసుకుంటాం. మైక్రో ఇరిగేషన్‌లోనూ పంటపొలాల్లో ప్లాస్టిక్ షీట్స్ వినియోగం వల్ల దీర్ఘ కాలంలో రైతులకు ఇబ్బందులు తలెత్తే ప్రమాదం ఉంది. దీని కోసం బయో షీట్స్ వేసేలా రైతుల్లో అవగాహన కల్పించాలి. పొల్యూషన్ కంట్రోల్, పర్యావరణ రక్షణ వంటి అంశాలపై శిక్షణ ఇవ్వాలి. దీనికి అవసరమైన ఏర్పాట్లు చేయండి' అని సీఎం ఆదేశించారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డుకు అవసరమైన సిబ్బంది కావాలని ఆ సంస్థ ఛైర్మన్ కృష్ణయ్య ముఖ్యమంత్రిని కోరగా దీనికి సీఎం అంగీకరం తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణాభివృద్ధి, పంచాయతీరాజ్, వైద్యారోగ్య శాఖలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# దివికేగిన బాలీవుడ్ నటుడు ధర్మేంద్ర

(మొదటిపేజీ తరువాయి )

బాలీవుడ్ ప్రముఖ నటుడు, దశాబ్దాల పాటు ప్రేక్షకులను అలరించిన దిగ్గజ నటుడు ధర్మేంద్ర సోమవారం ఉదయం ముంబైలో వృద్ధాప్య సంబంధిత అనారోగ్యంతో కన్నుమూశారు. ఆయన వయసు 89 సంవత్సరాలు. 300కు పైగా చిత్రాలలో నటించిన ధర్మేంద్ర గత నెల రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ధర్మేంద్ర అంత్యక్రియలు ముంబైలోని పవన్ హన్స్ శ్మశాన వాటికలో నిర్వహించారు. ఈ ఏడాది డిసెంబర్ 8న ఆయన 90వ జన్మదినాన్ని జరుపుకోవాల్సి ఉంది. శ్వాసకోశ సమస్యతో అక్టోబర్‌లో ఆసుపత్రిలో చేరిన ధర్మేంద్ర, పూర్తి వైద్య పరీక్షల కోసం కొంతకాలం అక్కడే ఉన్నారు. ఈ ఏడాది ప్రారంభంలో ఆయన కంటి గ్రాఫ్ట్ సర్జరీ (కార్నియల్ ట్రాన్స్‌ప్లాంటేషన్) కూడా చేయించుకున్నారు.ఎల్లలు దాటిన పంజాబీ యువకుడి స్టార్‌డమ్ పంజాబ్‌లోని ఒక గ్రామం నుంచి వచ్చి హిందీ సినిమాను తన సొంతం చేసుకున్న కొద్దిమంది నటుల్లో ధర్మేంద్ర ఒకరు. ఆయన నటించిన చిత్రాలలో భారీ బ్లాక్‌బస్టర్‌లతో పాటు విమర్శకుల ప్రశంసలు పొందిన అద్భుతమైన కళాఖండాలు కూడా ఉన్నాయి. రాజేష్ ఖన్నా, అమితాబ్ బచ్చన్ వంటి స్టార్ హీరోల పెరుగుదల సమయంలో కూడా తన స్టార్‌డమ్‌ను కోల్పోని ఏకైక నటుడు ధర్మేంద్ర. ఆయన ఒకవైపు ఐకానిక్ చిత్రం 'షోలే'లో నటించగా, మరోవైపు 'సత్యకామ్'వంటి ఆఫ్‌బీట్ చిత్రాలకు జీవం పోశారు. కామెడీ పాత్రల నుంచి యాక్షన్ పాత్రల వరకు, 'చుప్కే చుప్కే' లోని హాస్య పాత్ర నుంచి 'ఫూల్ ఔర్ పత్తర్'లోని యాక్షన్ హీరో ఇమేజ్ వరకు ఆయనది వైవిధ్యమైన ప్రయాణం. ఆయన తన కెరీర్‌లో తక్కువ అవార్డులు అందుకున్నా, అభిమానులు ఇచ్చిన అపారమైన ప్రేమే తనకు గొప్ప అవార్డు అని తరచుగా చెప్పేవారు.

జీవిత ప్రయాణం, సినీ రంగ ప్రవేశం 1935లో పంజాబ్‌లోని లుధియానా జిల్లాలోని సహ్నేవాల్ గ్రామంలో ఒక పాఠశాల ఉపాధ్యాయుడికి జన్మించారు ధర్మేంద్ర. సినిమాపై ఉన్న మక్కువతో, ఒక ఫిల్మ్ మ్యాగజైన్ నిర్వహించిన జాతీయ ప్రతిభా పోటీలో గెలుపొంది ఆయన ముంబై చేరుకున్నారు. 1960లో 'దిల్ భీ తేరా హమ్ భీ తేరే' చిత్రంతో హిందీ సినిమాల్లో తెరంగేట్రం చేశారు. మరుసటి సంవత్సరం 'షోలా ఔర్ షబ్నమ్' తో మొదటి విజయాన్ని అందుకున్నారు. బిమల్ రాయ్ 'బందిని' (1963, జాతీయ ఉత్తమ ఫీచర్ ఫిల్మ్ అవార్డు గెలుచుకుంది) వంటి చిత్రాలలో అద్భుత ప్రదర్శనలతో




ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.'ఫూల్ ఔర్ పత్తర్' చిత్రంతోనే ఆయన మొదటి యాక్షన్ పాత్ర పోషించారు. దీని తర్వాతే ఆయనకు 'హీ-మ్యాన్ ఆఫ్ బాలీవుడ్' అనే బిరుదు లభించింది. 70వ దశకంలో అగ్రతారగా 1970లలో ధర్మేంద్ర అనేక విజయవంతమైన చిత్రాల్లో నటించారు. వీటిలో 'జీవన్ మృత్యు', 'గుడ్డి', 'యాదోం కీ బారాత్', 'బ్లాక్ మెయిల్', 'ప్రతిజ్ఞ', 'ధరమ్ వీర్', 'సీతా ఔర్ గీతా' వంటివి ఉన్నాయి. ముఖ్యంగా 'షోలే'లో ఆయన పోషించిన 'వీరు' పాత్ర అత్యంత ప్రజాదరణ పొందింది. వ్యక్తిగత జీవితం.. ప్రేమ కథ ధర్మేంద్ర జీవిత కథ కూడా ఒక సినిమా కథే. ఆయన ముందుగా ప్రకాష్ కౌర్‌ను వివాహం చేసుకుని, నలుగురు పిల్లలకు (సన్నీ, బాబీ, అజీతా, విజయత) తండ్రి అయినప్పటికీ.. 1970లలో తన సహనటి హేమా మాలినితో ప్రేమలో పడ్డారు. అనేక అడ్డంకులు, వ్యతిరేకతలను ఎదుర్కొని, హేమా మాలినితో ఆయన వివాహం జరిగింది. వారికి ఈషా, అహానా అనే ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.సినీ నిర్మాణం, చివరి చిత్రాలు ధర్మేంద్ర 1983లో విజయత ఫిల్మ్స్ అనే నిర్మాణ సంస్థను స్థాపించి, తన కుమారుడు సన్నీ డియోల్‌ను 'బేతాబ్' చిత్రంతో పరిచయం చేశారు. ఈ బ్యానర్ కింద నిర్మించిన 'ఘాయల్' చిత్రానికి జాతీయ అవార్డు దక్కింది. ఆయన తన కెరీర్ చివరి భాగంలో 'రాకీ ఔర్ రాణీ కీ ప్రేమ్ కహానీ', 'తేరీ బాతోం మే ఐసా ఉల్జా జియా' వంటి చిత్రాలలో సహాయక పాత్రల్లో కనిపించారు. ఆయన నటించిన చివరి చిత్రం 'ఇక్కీస్' డిసెంబర్‌లో విడుదల కానుంది. రాజకీయ ప్రస్థానం.. కుటుంబం ధర్మేంద్రకు స్వల్పకాలిక రాజకీయ జీవితం కూడా ఉంది. 2004 లోక్‌సభ ఎన్నికలలో రాజస్థాన్‌లోని బికనీర్ నుంచి గెలిచి 2009 వరకు ఆ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించారు. ధర్మేంద్రకు ఆయన మొదటి భార్య ప్రకాష్ కౌర్, రెండో భార్య హేమా మాలినితో పాటు కుమారులు సన్నీ, బాబీ, కుమార్తెలు అజీతా, విజయత, ఈషా, అహానా ఉన్నారు. 'షోలే' తర్వాత ధర్మేంద్ర జీవితంలో కీలక మలుపులు 1975లో విడుదలైన 'షోలే' చిత్రం ధర్మేంద్ర కెరీర్‌కు ఒక మైలురాయి మాత్రమే కాదు, అది ఆయన వ్యక్తిగత, వృత్తిపరమైన జీవితంలో అనేక కీలక మలుపులకు నాంది పలికింది. 'షోలే' సాధించిన అపూర్వ విజయం ధర్మేంద్ర జీవితాన్ని కొన్ని ముఖ్య అంశాలలో ప్రభావితం చేసింది.'షోలే' విడుదలయ్యే నాటికే ధర్మేంద్ర 1960ల నుంచి స్టార్‌డమ్‌ను అనుభవిస్తున్నారు. అయితే 'షోలే' విజయం ఆయనను సూపర్ స్టార్‌డమ్ స్థాయికి చేర్చింది. ఈ సినిమా సాధించిన కల్ట్ ఫాలోయింగ్ కారణంగా, ధర్మేంద్ర పేరు దేశవ్యాప్తంగా, తరాల మధ్య మారుమోగిపోయింది. ఇది ఆయనను అమితాబ్ బచ్చన్ వంటి కొత్త తరం స్టార్లతో సమానంగా, నిలకడైన స్టార్‌డమ్‌తో కొనసాగేలా చేసింది. 'షోలే'లో 'వీరు' పాత్ర హాస్యం, అమాయకత్వం, ధైర్యం కలగలిపి ఉండటంతో, దర్శకులు ఆయనకు మరింత వైవిధ్యభరితమైన పాత్రలను ఆఫర్ చేయడం మొదలుపెట్టారుఈ సినిమా ఆయన వ్యక్తిగత జీవితంలో ప్రేమను పరిపూర్ణం చేసింది, వృత్తిపరమైన జీవితంలో నిర్మాతగా ఎదగడానికి, హిందీ సినిమా చరిత్రలో చిరస్మరణీయమైన ఐకాన్‌గా మారడానికి దోహదపడింది.

**బాలీవుడ్ నటుడు ధర్మేంద్ర ఆత్మకు శాంతి చేకూరాలి**

**ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్**

ప్రముఖ నటులు ధర్మేంద్ర కన్నుమూశారని తెలిసి చింతించాను. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను. హిందీ చిత్ర పరిశ్రమలో తొలి తరం యాక్షన్ హీరోగా సినీ ప్రియులను ఆకట్టుకున్నారు. అందుకే ఆయన్ని యాక్షన్ కింగ్, హీమ్యాన్ అని అభిమానంగా పిలుచుకునేవారు. షోలే, చుప్కే చుప్కే, ధర్మ్ వీర్, సీతా ఔర్ గీత, యాదోం కి బారాత్ లాంటి చిత్రాలతో నటనలో తనదైన శైలి చూపించారు. 2004 నుంచి అయిదేళ్లపాటు పార్లమెంట్ సభ్యుడిగా ప్రజా జీవితంలో ఉన్నారు. ధర్మేంద్ర గారి కుమారులు సన్నీ డియోల్, బాబి డియోల్, సతీమణి శ్రీమతి హేమమాలినికి నా ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నాను

# లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా 26 న నిరసన ర్యాలీ

- కార్మిక ఉద్యోగ వర్గాన్ని కార్పోరేట్ లకు బానిసలుగా మార్చే లేబర్ కోడ్లు రద్దు చేయాలి
- సిఐటియు పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి సిల్లార్ మసూద్






**నరసరావుపేట నవంబర్ 24 (లక్ష్యం న్యూస్)::**
కార్మిక,ఉద్యోగ వర్గాన్ని పెట్టుబడిదారులకు బానిసలుగా మార్చే లేబర్ కోడ్ లను అమలు చేసే నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి సిలార్ మసూద్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ యూనియన్ ఆధ్వర్యంలో నరసరావుపేట మున్సిపల్ కార్యాలయం వద్ద, పట్టణం లోని మస్టర్ పాయింట్ల వద్ద కార్మికుల సమక్షంలో లేబర్ కోడ్ జిఓ ప్రతులను దగ్ధం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిలార్ మసూద్ మాట్లాడుతూ లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా ఈ నెల 26 న నిర్వహించనున్న నిరసన ర్యాలీ జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్మికులు అనేక పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను సక్రమంగా అమలు చేయాల్సిన పాలకులు యాజమాన్యానికి పెట్టుబడిదారులకు అనుకూలంగా వ్యవహరిస్తూ కార్మికులకు ద్రోహం చేసే విధంగా లేబర్ కోడ్ లను అమలు చేయడం చూస్తే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కార్మికుల పట్ల ఉన్న చిత్తశుద్ధి తేటతెల్లమవుతుందని విమర్శించారు. కార్మిక వర్గానికి నష్టదాయకమైన లేబర్ కోడ్ లను రద్దు చేయించుకోవడానికి కార్మిక వర్గం బలమైన కార్మిక ఉద్యమాలకు సిద్ధం కావాలని రాజ్యాంగం ప్రకారం కార్మికులకు ఉన్న చట్టాలను సక్రమంగా అమలు జరిపించుకోవడానికి కార్మిక వర్గం నడుం బిగించాలని పిలుపునిచ్చారు. లేబర్ కోడ్ లతో కార్మిక సమస్యలపై నిరసన చేస్తే హక్కు యాజమాన్యంతో ఉమ్మడి భేరాసారాలాడే హక్కులు, సమ్మె చేసే హక్కు కోల్పోతారన్నారు. కార్మిక సంఘాలు పెట్టుకునే హక్కు కూడా లేని విధంగా లేబర్ కోడ్ లు రూపొందించబడ్డాయన్నారు. కార్మిక లోకం నుండి వస్తున్న వ్యతిరేకతను కార్మిక పోరాటాలను పరిగణలోకి తీసుకుని మోడీ ప్రభుత్వం లేబర్ కోడ్ లపై వెనక్కు తగ్గకపోతే కార్మికుల ఆగ్రహానికి గురి కావాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం అధ్యక్షులు షేక్ చిన్న అల్లా బక్షు, సోమశేఖర్, బత్తుల శ్రీనివాసరావు, రంగనాయకులు, నాగరాజు, గూడ సామ్రాజ్యం, ఖాసీం, పర్చూరి నవీన్, లక్ష్మారెడ్డి, పి నాగయ్య, రమణ, వాసు, ఖాదర్, శివరామిరెడ్డి తదితరులు తదితరులు పాల్గొన్నారు.

# మెప్మా వార్షిక సంచిక ' అవని' ని ఆవిష్కరించిన కలెక్టర్

గుంటూరు, నవంబరు 24( లక్ష్యం న్యూస్) :మెప్మా వార్షిక సంచిక ' అవని' ని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఆవిష్కరించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ప్రాంగణంలోని ఎస్.ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో మెప్మా రూపొందించిన ' అవని' వార్షిక సంచికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ' అవని' సంచికలో స్ఫూర్తి గొలిపే గాథలు ప్రచురించడమే కాకుండా వివిధ జిల్లాల్లో మహిళా సంఘాలు సాధించిన విజయ గాథలు ఉన్నాయన్నారు. రాష్ట్రంలో మహిళ పారిశ్రామిక విప్లవానికి గట్టి పునాదులు పడుతున్నాయన్నారు. ఒక కుటుంబానికి ఒక వ్యాపారవేత్త తయారుచేయాలనే ముఖ్యమంత్రి సంకల్పం. రాష్ట్రంలో మహిళ శక్తిని.. మహోన్నత శక్తిగా మార్చే ప్రక్రియకు నాంది పలికిందన్నారు. ఈ క్రమంలో ఒక్కో అడుగు వినూత్నంగా వేయడం జరుగుతుందని, మెప్మా మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతూ... వారికి సరికొత్త అవకాశాలను చూపిస్తూ.. ముందుకు సాగుతుందని తెలిపారు. మెప్మా చేపట్టిన 9 ప్రాజెక్టులకు ఇటీవల వచ్చిన స్కోచ్ అవార్డులు మెప్మాను దేశంలోనే అగ్రగామిగా నిలిపాయన్నారు. ఇందులో జిల్లాలోని ప్రతి మహిళా సంఘం వినూత్న రీతిలో కార్యకలాపాలు చేపడుతూ రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజ వలి, రెవిన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస రావు, డిప్యూటీ కలెక్టర్ లు గంగ రాజు, లక్ష్మి కుమారి, శ్రీనివాస్, మెప్మా పిడి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# ప్రమాదాల్లో జనసేన కార్యకర్తల్ని కోల్పోవడం బాధాకరం

- బీమాతో మృతుల కుటుంబాలకు ఆర్థిక భరోసా
- జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ కొణెదల నాగబాబు
- 220 మంది జనసైనిక కుటుంబాలకు రూ.11కోట్ల విలువైన చెక్కుల అందజేత

**మంగళగిరి నవంబర్ 24 ( లక్ష్యం న్యూస్)**
సామాజిక కార్యక్రమాల్లో, పార్టీ వ్యవహారాల్లో క్రియాశీలకంగా పని చేసిన కార్యకర్తలు ఊహించని ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోవడం తీవ్ర బాధను కలిగిస్తోందని, ప్రాణాలు తీసుకురాలేం కానీ మరణించిన వారి కుటుంబాలకు ప్రమాద బీమా ద్వారా ఆర్థిక భరోసా అందించడం తృప్తిగా అనిపిస్తుందని ఎమ్మెల్సీ, జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కె.నాగబాబు అన్నారు. ఆదివారం తాడేపల్లి అన్నపూర్ణ కన్వెన్షన్ హాల్ లో నిర్వహించిన కార్యక్రమంలో ఇటీవల ప్రమాదవశాత్తూ ప్రాణాలు కోల్పోయిన 220 మంది క్రియాశీలక జనసైనికుల కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి రూ. 5లక్షల చొప్పున మొత్తం రూ.11 కోట్ల రూపాయల విలువైన చెక్కులను ఎమ్మెల్సీ నాగబాబు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... జనసేన పార్టీ కోసం స్వచ్ఛందంగా పని చేసిన జనసైనికులు, వీర మహిళల కుటుంబాలకు రక్షణ కల్పించాలనే ఉద్దేశంతో జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ క్రియాశీలక సభ్యత్వం తీసుకున్న వారికి బీమా సదుపాయం అందించి వారి కుటుంబ సభ్యుల జీవితాల్లో వెలుగులు నింపడం అభినందనీయమన్నారు. జనసేన కార్యకర్తలు, వారి కుటుంబాల సంక్షేమమే ధ్యేయంగా జనసేన పార్టీ అండగా నిలుస్తుందన్నారు.జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కార్యకర్తల బాగు కోసమే ప్రథమంగా ఆలోచిస్తారని, ప్రమాద బీమా కొరకు కోట్లాది రూపాయిలు తన వ్యక్తిగత సంపాదన వెచ్చిస్తున్నారని తెలిపారు. ఈ రోజు దాదాపు 220 మంది కార్యకర్తలకు రూ.11 కోట్ల ప్రమాద బీమా చెక్కులను అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఎంఎస్ఐడీసీ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, పార్టీ నాయకులు శివశంకర్, రియాజ్, గాదె వెంకటేశ్వరరావు, గంజి చిరంజీవి,అమ్మి శెట్టి వాసు తదితరులు పాల్గొన్నారు.



# గుడి నిర్మాణాన్ని కూల్చివేసిన మున్సిపల్ అధికారులు



**మంగళగిరి నవంబర్ 24 ( లక్ష్యం న్యూస్)**
మంగళగిరి పట్టణంలోని ఇందిరానగర్ లో గత రెండు సంవత్సరముల కిందట గత ప్రభుత్వపు ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి యాదవులకు కమ్యూనిటీ హాల్ కింద 22 సెంట్లు స్థలం కేటాయించి కోటి ఐదు లక్షల రూపాయలకు టెండర్ పిలవటం జరిగినది ఆంధ్రప్రదేశ్ యాదవ సంఘం అధ్యక్షుడు కుర్ర శ్రీనివాసరావు పేర్కొన్నారు ఈ స్థలానికి అనుబంధంగా ఉన్న రెండు సెంట్లు పోరంబోకు స్థలంలో శ్రీకృష్ణ మందిరం నిర్మించుకునేందుకు అనుమతి ఇవ్వడం జరిగిందని అన్నారు మంగళగిరి పట్టణంలోని ఇందిరానగర్ ఏపీఎస్పీ క్యాంపు రోడ్లో నూతనంగా నిర్మాణం చేపట్టిన శ్రీకృష్ణుని మందిరాన్ని మున్సిపల్ అధికారులు కూల్చడం జరిగింది ఈ విషయం తెలుసుకున్న యాదవ సంఘం నాయకులు పెద్దలు సంఘటన స్థలానికి చేరుకున్నారు ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ.పోరంబోకు స్థలంలో అధికారుల అంగీకారంతో శ్రీకృష్ణుని గుడి తో పాటు యాదవుల కమ్యూనిటీ హాల్ నిర్మాణాన్ని చేపట్టామని చెప్పారు, గత ప్రభుత్వ అధికారులు రాజకీయ నాయకులు ప్రముఖులు పెద్దలు పాల్గొని కృష్ణుని గుడిని ప్రారంభించినట్లు చెప్పారు స్థానికంగా ఉన్న ఒక వ్యక్తి ఆ ప్రాంతంలో వర్షాలు పడినప్పుడు ఇల్లు మునిగిపోతాయని దురుద్దేశ పూర్వకంగా తప్పుడు కేసు నమోదు చేయడం జరిగిందన్నారు, ఈ కేసు పై గౌరవ కోర్టు వారు కట్టడం నిలుపు చేయమని స్టే ఆర్డర్ ఇవ్వడం జరిగినది.,దీనికి సంబంధించి మున్సిపల్ కార్పొరేషన్ సంబంధించి కోర్టులో సరైన వాదన చేయకపోవడం వల్ల ఫిర్యాదుదారుడు ఇచ్చిన సమాచారంతో గుడి నిర్మాణం వలన వర్షాలు వచ్చినప్పుడు ఆ ప్రాంతమంతా మునిగిపోతుందనె వాదనను కోర్టు నమ్మి గుడి నిర్మాణాన్ని కూల్చివేయమని ఆర్డర్ ఇవ్వడం జరిగిందన్నారు గౌరవ కోర్టు వారి ఆదేశం మేరకు ఈరోజు ఎంటీఎంసీ అధికారులు ఆ గుడి నిర్మాణాన్ని తొలగించడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారుగతంలో ఎమ్మెల్యేగా ఉన్న ఆళ్ల రామకృష్ణారెడ్డి యాదవ కమ్యూనిటీ హాలు కేటాయించినప్పటికీ త్వరితగతిన అనుమతులు మంజూరు చేయలేదన్నారు, సరైన సమయంలో సంబంధిత అధికారులు స్పందించకపోవడంతో పాటు వర్గ భేదాలతో కేసునమోదు చేయటం జరిగిందని స్థానికంగా ప్రజలలో చర్చ జరుగుతుందన్నారు, మంగళగిరి శాసనసభ్యులు మంత్రివర్యులు నారా లోకేష్ తో చర్చించగా అధికారంలోకి వచ్చిన వెంటనే మీకు న్యాయం చేస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చి 17 నెలలు గడుస్తున్న ఇప్పటికీ సమస్య పరిష్కారం కాక కోర్టు ఆర్డర్ ను అమలు చేసే పరిస్థితి వచ్చిందని అన్నారు,కృష్ణుని గుడి నిర్మాణంపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ కేసు నమోదు చేసిన వ్యక్తి అనేక పార్టీలను ఫిరాయిస్తూ అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్నట్లు తెలిసిందన్నారునియోజకవర్గంలో 35 వేల నుండి 40 వేల వరకు ఉన్నటువంటి యాదవ సామాజిక వర్గం యొక్క ప్రయోజనాలు ఏ పార్టీ పట్టించుకోవడం లేదు. దీనికి కారణం ఐక్యతగా లేకపోవటమేనని ఆవేదన వ్యక్తం చేశారు అపరిశుభ్రంగా ఉన్న స్థలంలో అధికారుల అనుమతితో దేవాలయ నిర్మాణం ఆ ప్రాంత ప్రజలందరికీ ఉపయోగ పడుతుందనే విషయం అందరికీ తెలిసిందేనన్నారు,.. ఇది ఏ ఒక్క సామాజిక వర్గానికో పరిమితం కాదని జగద్గురువైన శ్రీకృష్ణ భగవానుడు అందరికీ చెందిన వాడని చెప్పారు,సమాజంలోని ప్రతి ఒక్కరూ ఏ దేవాలయానికి అయినా వెళ్లి పూజలు చేసుకొని తద్వారా మానసిక ప్రశాంతతను పొందవచ్చని అన్నారు , రానున్న రోజుల్లో ప్రజల ఆలోచనా విధానం దేవుళ్లకు కూడా కులాలని అంటగట్టే పరిస్థితికి దిగజారిందని ఇలాంటి విషయాల్లో ప్రజలలో చైతన్యం రావాలనిసమాజానికి మేలు చేసే కార్యక్రమాలలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయవాది తోట శివరాం ప్రసాద్, దొడ్డాక కృష్ణ యాదవ్, దానబోయిన నాగయ్య, తాడి బోయిన సురేష్ యాదవ్, పలగాని వెంకట్రావు, దానబోయిన ఎలమందయ్య, గుండు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు,

# వెబ్ డెవలపర్ కోర్సులో ఉచిత శిక్షణ

**చీరాల నవంబరు 24 (లక్ష్యం న్యూస్)**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో స్థానిక వై.ఏ మహిళా డిగ్రీ కాలేజీలో స్కిల్ హబ్ సెంటర్ నందు వెబ్ డెవలపర్ కోర్సు మూడు నెలల పాటు ఉచితంగా శిక్షణ ఇస్తున్నట్లు నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా అధికారి యం. మాధవి తెలిపారు. ఇంటర్, డిగ్రీ చదివిన నిరుద్యోగ యువతకు వెబ్ డెవలపర్ కోర్సులో మూడు నెలలు ఉచితంగా శిక్షణ అందిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.యన్. మురళి తెలిపారు. 18 నుంచి 30 ఏళ్ల లోపు యువతీ యువకులు ఈ నెల 30 వ తారీకు లోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు పొందిన సర్టిఫికెట్ ను అందిస్తుందని కోఆర్డినేటర్ యం. హారిక తెలిపారు. వివరాలకు 7981443777 నంబర్ను సంప్రదించాలన్నారు.

# వెల్లంకిలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

## ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



నవంబర్ 24 నందిగామ లక్ష్యం న్యూస్ :నందిగామ నియోజకవర్గం వీరులపాడు మండలం వెల్లంకి గ్రామంలో సోమవారం నాడు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అధికారులు మరియు కూటమి నేతలతో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు పండిస్తున్న ధాన్యానికి గిట్టుబాటు ధర దక్కేలా ప్రభుత్వం కట్టుబడి ఉండటమే ఈ కేంద్రం ప్రధాన ఉద్దేశమని తెలిపారు.రైతులు తమ పంటను ఎలాంటి ఇబ్బందులు లేకుండా అమ్ముకునే విధంగా అన్ని సౌకర్యాలు కల్పించామని, తూకంలో పారదర్శకత పాటిస్తూ చెల్లింపులు సకాలంలో జరిగేలా చర్యలు తీసుకున్నామని ఆమె పేర్కొన్నారు. రైతుల హక్కులను కాపాడటంలో ప్రభుత్వం ఎప్పటికప్పుడు అండగా నిలుస్తుంది గ్రామీణ అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని, రైతు సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ మరిన్ని పథకాలు అమలు చేయనున్నట్లు తంగిరాల సౌమ్య భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు,మండల స్థాయి ప్రజాప్రతినిధులు, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్లు, కూటమి నాయకులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అన్నదాత సుఖీభవ కౌలు రైతులకూ

## అందించాలని వినతి



**ఒంగోలు, టంగుటూరు నవంబరు 24 (లక్ష్యం న్యూస్)**
రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందిస్తున్న అన్నదాత సుఖీభవ పథకాన్ని కౌలు రైతులకు కూడా అందించి సాయం చేయాలని కౌలు రైతుల సంఘం కార్యదర్శి వి. బాలకోటయ్య సోమవారం మంత్రి డోలా బాలాంజనేయస్వామికి వినతిపత్రం అందించారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డులతో పాటు ఇతర ఆర్థిక సహకారాన్ని కూడా అందించి ప్రభుత్వం ఆదుకోవాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. అలానే ఆర్బిఐ నిబంధనల మేరకు కౌలు రైతులకు ఎటువంటి హామీలేని రుణ సాయాన్ని రూ.2 లక్షల అందేలా ప్రభుత్వం బ్యాంకులకు సూచనలు ఇవ్వాలని కోరారు. ఎన్నికల హామీల లో భాగమైన ఈ హామీని కూడా నెరవేర్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మంత్రికి వినతి పత్రం అందించిన వారిలో సంఘం కార్యదర్శి తో పాటు కౌలు రైతులుజి. సాల్మన్, వి.మోజస్, కె. రమేష్ తదితరులున్నారు.

# నాలుగు నల్ల లేబర్ కోడ్లు రద్దు చేయాలి



**మంగళగిరి నవంబర్ 24 ( లక్ష్యం న్యూస్)**
29 కార్మిక చట్టాలు రద్దు విషయంలో కార్మిక సంఘాల అభ్యంతరాలను బేఖాతరు చేసిన కేంద్రం. కార్మిక కోడ్లను వెంటనే రద్దు చేయాలని లేదంటే కార్మిక శక్తి యొక్క ఆగ్రహం చూడాల్సి వస్తుందని మంగళగిరి వేములపల్లి శ్రీకృష్ణ భవన్లో గల %ూ×ఖజ% కార్యాలయంలో జరిగిన కార్మిక సమావేశంలో సిపిఐ పట్టణ కార్యదర్శి ,ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్ మాట్లాడుతూ అన్నారు.స్వాతంత్రానికి ముందు నుండి సాధించుకున్న కార్మిక హక్కుల్ని కాలరాస్తూ నాలుగు లేబర్ కోట్లను అమలు చేయాలని ఆదేశాలు జారీ చేసిన కేంద్ర ప్రభుత్వం కార్మికుల పట్ల వారి జీవితాలను సర్వనాశనం చేయాలని సంకల్పంతోనే ముందుకు నడుస్తుందని ఆలోచనను కార్మికులు వ్యక్తం చేస్తున్నారని 29 కార్మిక చట్టాన్ని రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లను తీసుకురావడంలో కార్పొరేట్లకు కార్మికులు ఊడిగం చేయటమేనని ప్రభాకర్ విమర్శించారు.ఈ లేబర్ కోడ్ల వలన కార్మికునికి ఉద్యోగ భద్రత, ఉండదని పని గంటల పెరుగుతాయని ఈ ఎస్ ఐ ,పి ఎఫ్ లాంటివి అమలు కావని ఆయన తెలియజేశారు. మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, కార్మిక సంఘ నాయకులు నందం బ్రహ్మేశ్వరావు మాట్లాడుతూ నరేంద్ర మోడీ ఆధ్వర్యంలోని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అటు కార్మికులకు ఇటు శ్రామికులకు మరియు రైతాంగానికి కష్టాలు వచ్చాయని అధికారం వచ్చిన తర్వాత ఒక్క ప్రభుత్వ రంగ సంస్థని స్థాపించక పోగా ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్లకు కారుచౌకగా కట్ట కట్టబెడుతున్నారని విమర్శించారు. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గండికోట దుర్గారావు మాట్లాడుతూ కార్మిక శక్తిని యాజమాన్యాలు దోచుకుంటున్నాయని వారికి మద్దతుగా వారికి అనుకూలమైన లేబర్ కోడులను ప్రభుత్వాలు తీసుకువస్తున్నారని కార్మికులు లేకుండా సంపద ఉండదని ఉత్పత్తి లేకుండా అభివృద్ధి ఉండదని ఇప్పటికైనా నరేంద్ర మోడీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం పునరాలోచన చేసి లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని లేదంటే కార్మిక ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్మిక నాయకులు ఆకురాతి శ్రీనివాసరావు, బాపనపల్లి వెంకటేశ్వరరావు , చేబ్రోలు రంగా, రాయుడు, హరిబాబు తులసి నరసయ్య కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో తల్లి కొడుకులకు గాయాలు



**చీరాల నవంబర్ 24 (లక్ష్యం న్యూస్)**
చీరాల బైపాస్ రోడ్డు సమీపంలో ద్విచక్ర వాహనం టైరు పేలిపోయి తల్లి కొడుకులు గాయపడిన సంఘటన సోమవారం ఉదయం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే చీరాల రూరల్ పరిధిలోని రోశయ్య కాలానికి చెందిన జి ఆనంద దుర్గా కుమారి వారి కుమారుడు అనిల్ కుమార్ లు ద్విచక్ర వాహనంపై రైల్వే స్టేషన్ కి వెళుతుండగా చీరాల బైపాస్ రోడ్డు సమీపంలోని యానాది కాలనీ వద్దకు రాగానే వారు పయనిస్తున్న ద్విచక్ర వాహనం టైరు ఒక్కసారిగా పేలిపోవటంతో అదుపుతప్పి కింద పడిపోయి తీవ్ర గాయాల పాలయ్యారు. క్షతగాత్రులను 108 ద్వారా చికిత్సకై, ముందుగా చీరాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించి ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ఒంగోలు రిమ్స్ కు తరలించటం జరిగిందని వైద్య సిబ్బంది తెలిపారు. క్షతగాత్రులలో తల్లికి తలకు బలమైన గాయం తగిలి కుట్లు పడగా, కుమారుడికి పాదం ఫ్యాక్చర్ అయిందని వైద్యులు సిబ్బంది తెలిపారు.

# పోలీసులతో పాటు మూడో నేత్రం డ్రోన్ కెమెరా పనిచేస్తుంది ట్రాఫిక్ ఎస్ ఐ నరేష్



**నందిగామ నవంబర్ 24 లక్ష్యం న్యూస్**

ఎన్టీఆర్ జిల్లా సిపి రాజశేఖర్ బాబు ఆదేశాల మేరకు, నందిగామ సీఐ నాయుడు ఆధ్వర్యంలో డ్రోన్ కెమెరాల ద్వారా నిఘా పెట్టారునందిగామ ప్రజల భద్రతను మరింత పెంచేందుకు నందిగామ పోలీసులు వినూత్న ప్రయోగానికి శ్రీకారం చుట్టారు.నందిగామ పట్టణంలో ఇక యువకుల ఆట కట్ చేయనున్నారు. నందిగామ రోడ్లపై యువకులు ఒకే బండి పై ముగ్గురు డ్రైవింగ్ చేస్తున్న వారికి ఇంకా మూడో నేత్రం డ్రోన్ కెమెరా వెంటాడునుంది. ఆ ఏమైందిలే అనుకుంటే పొరపాటే.... అది మీ బండిని వెంబడించి నెంబర్ ప్లేట్ ని స్కాన్ చేసి ఫైన్ తో పాటు మిమ్మల్ని గుర్తించి పోలీస్ స్టేషన్ వరకు తీసుకొని వస్తుంది.నందిగామ పట్టణం రైతుపేటలో సోమవారం ఉదయం ట్రాఫిక్ ఎస్ఐ నరేష్ ఏఎస్ఐ శ్రీనివాసు పోలీస్ సిబ్బందితో డోన్ వినియోగాన్ని అందుబాటులోకి తెచ్చారు.ఇక ఆకతాయిలు పై నిరంతర నిఘా మూడో నేత్రం డ్రోన్ రెడీగా ఉందని తెలిపారు.ట్రాఫిక్ ఎస్ఐ నరేష్ మాట్లాడుతూ యువకులు త్రిబుల్ రైడింగ్ డ్రైవింగ్ చేయరాదని, నిత్యం వేలాదిమంది వాహనాలు వెళ్తూ ఉంటాయని వాళ్ళకి ఆటంకం కలిగించే విధంగా డ్రైవింగ్ చేస్తూ మరి సోషల్ మీడియాలో ఫేమస్ కోసం రీల్స్ చేస్తూ డ్రైవింగ్ చేయరాదని, ప్రమాదం చేసుకుంటే నష్టపోయేది మీరేనని, తల్లిదండ్రులకు మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని కోరారు. యువకులు ఇంకా అడ్డదిడ్డంగా ద్విచక్ర వాహనాలు డ్రైవింగ్ చేస్తే, ఒకే బండి పై ముగ్గురు ఉన్నా సరే వారిని మా డ్రోన్ కెమెరా ద్వారా ట్రేస్ అవుట్ చేసి కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు.రోడ్లపై ఇస్తాను సారంగా వాహనాలు నిలిపివేసి పోలీసులు ఎవరూ చూడడం లేదు కదా అనుకుంటూ ఇక పొరపాటే పోలీసులతో పాటు మూడో నేత్రం డ్రోన్ కెమెరా పనిచేస్తుందని, సరైన పార్కింగ్ లో మీ వాహనాలు నిలిపి మాకు సహకరించాలని ట్రాఫిక్ ప్రతిని తగ్గించేందుకు మాకు సహకరించాలని కోరారు.డ్రోన్ మానిటరింగ్ ద్వారా మిగిలిన కూడళ్లలో ఉండే పోలీసులను సమన్వయం చేసుకుంటూ ట్రాఫిక్ నియంత్రించే పని సులభంగా చేస్తామని నందిగామ ప్రజలు గమనించాలని కోరారు.ఫోటోషూట్స్, ఇంస్టాగ్రామ్ రీల్స్ పేరుతో వాహనదారులకు రోడ్డుపై ఇబ్బంది కలిగిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి, లైసెన్సు మరియు ఎంతో విలువైన ఇన్సూరెన్స్ తప్పనిసరిగా ఉండాలని, మద్యం సేవించి వాహనం నడపకూడదని, తమ మీద తమ కుటుంబాలు ఆధారపడి ఉన్నాయని అది గుర్తుపెట్టుకుని మద్యం జోలికి వెళ్లరాదని కోరారు. ఈ కార్యక్రమంలో నందిగామ ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# ఆకస్మికంగా వచ్చి.... పి.జి.ఆర్.ఎస్ ప్రక్రియను పరిశీలించి..






**గుంటూరు, నవంబరు 24(లక్ష్యం న్యూస్):**

సోమవారం ఉదయం 9 గంటలకే జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా కలెక్టర్ కార్యాలయానికి చేరుకున్నారు. త్వరగా కార్యాలయానికి ఎందుకు విచ్చేశారా ? అని సిబ్బంది ఆలోచిస్తుండగానే ... వడివడిగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్) నిర్వహించే ఎస్.ఆర్ శంకరన్ సమావేశ మందిరం దిశగాఅడుగులువేశారు.పి.జి.ఆర్.స్ కు వస్తున్న ప్రజలు, వారు అందిస్తున్న అర్జీలు, వాటి నమోదు, సంబంధిత శాఖలకు వెళుతున్న తీరు, సంబంధిత కార్యాలయాల్లో నమోదు, పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలు వివరంగా పరిశీలించారు. అర్జీదారులతో వ్యవహరిస్తున్న తీరును అంచనా వేశారు. అర్జీదారులతో ప్రేమగా మెలుగుతూ, సహృదయంతో వారి సమస్య అవగాహన చేసుకుని అర్జీలను స్వీకరించాలని సిబ్బందికి ఆదేశించారు. సమస్య పరిష్కారం కోసం ఆశతో వస్తారని, వారితో మొదటగా మర్యాదపూర్వకంగా మెలగవలసిన ఆవశ్యకత ఉందని చెప్పారు. ప్రతీ అర్జీ నమోదు కావాల్సిందేనని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పి.జి.ఆర్.ఎస్ లో భాగంగా జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజా వలితో కలసి జిల్లా కలెక్టర్ ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. పి.జి.ఆర్.ఎస్ కు 290 అర్జీలు అందాయి. కొన్ని అర్జీల వివరాలు ఈ విధంగా ఉన్నాయి. వట్టి చెరుకూరు మండలం చమళ్ళమూడి గ్రామానికి చెందిన బేతంపూడి సుధారాణి మానసిక వికలాంగురాలైన 12 సంవత్సరాల తన కూతురుకు దివ్యాంగుల పెన్షన్ మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు.మేడికొండూరు గ్రామంలోని సాయిరాం పొదుపు మహిళ సంఘం సభ్యులు స్త్రీ నిధి ద్వారా 2023 సంవత్సరంలో రూ. 4,25,000 రుణం తీసుకొని వడ్డీతో సహా పూర్తిగా చెల్లించామన్నారు. కానీ విఏవో ఇంకా రూ. 45,000 చెల్లించాలని చెబుతున్నారని, దీనిపై వివరాలు అడగ్గా నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని, గతంలోను ఇదేవిధంగా రుణం తీసుకున్న వారికి అదనంగా డబ్బులు ఇవ్వాలని కోరారని దీనిపై విచారించి న్యాయం చేయాలని సంఘ సభ్యులు జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందించారు. గుంటూరుకు చెందిన షేక్ బషీరున్నీసా పెదకాకాని మండలం కంతేరు గ్రామంలో వేసిన వెంచర్ లో 1994 లో 200 గజాల స్థలం కొనుగోలు చేశారని, గత పది సంవత్సరాల నుంచి వెంచర్ లో స్థలం హద్దులు చూపించాలని అమ్మిన వారిని కోరుతున్న పట్టించుకోవటం లేదని, విచారించి న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందించారు.గుంటూరుకు చెందిన కనుమూరి మరియమ్మ చంద్రబాబు నాయుడు కాలనీలో తనకు చెందిన 120 గజాల స్థలాన్ని కొంత మంది ఆక్రమించారని న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందించారు. రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం నాయకులు బీసీ గణన చేయాలని, జనాభా ప్రాతిపదికన స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ కల్పించాలని., నల్ల మడ రైతు సంఘం నాయకులు మార్క్ ఫెడ్ కొన్న నల్లబర్లీ పొగాకుకు డబ్బులు ఇప్పించాలని, నలమడ వాగు గండ్లను యుద్ధ ప్రాతిపదికన పూడ్చి నల్లమడ ఆధునికీకరణ వెంటనే చేపట్టాలని, గుంటూరు చానల్ ను పర్చూరు వరకు పొడిగించుటకు అన్ని గ్రామాలకు గజిట్ నోటిఫికేషన్ ఇప్పించాలని జిల్లా కలెక్టర్ కు అర్జీలు అందించారు.ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస రావు, డిప్యూటీ కలెక్టర్ లు గంగ రాజు, లక్ష్మి కుమారి, శ్రీనివాస్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# డెడికేటెడ్ కమిషన్ వేసి-బీసీల సమగ్ర కులగణన జరిపించాలి






నరసరావుపేట నవంబర్ 24 (లక్ష్యం న్యూస్)::

పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా పరిష్కార వేదికలో భాగంగా స్థానిక జిల్లా కలెక్టర్ ని కలిసి బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి బాదుగున్నల శ్రీను మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలకు బీసీల జనాభా దామాషా మేరకు చట్టబద్ధ రిజర్వేషన్లు అమలయ్యేలా, రాష్ట్ర ప్రభుత్వం ముందుగా డెడికేటెడ్ కమిషన్ ద్వారా సమగ్ర కుల గణన జరిపించాలని,ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమసంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి బాగున్నల శ్రీను ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఇదే అంశంపై సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు "బీసీ జనగణన-వర్గీకరణలు జరపకుండా స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లడం సామాజిక న్యాయానికి తూట్లు పొడిచి రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరించ డమేనంటూ" హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం వేయడం అందరికీ తెలిసిందే అన్నారు. అందులో భాగంగా హైకోర్టు,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కి,పంచాయతీరాజ్-పురపాలక శాఖల ముఖ్య కార్యదర్శులకు, రాష్ట్ర ఎన్నికల కమిషనర్ కు నోటీసులు జారీ చేసిందన్నారు. ఆ మేరకు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్-జస్టిస్ చల్లా గుణరంజన్ లతో కూడిన ధర్మాసనం పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని, తదుపరి విచారణను ఆరు వారాలకు వాయిదా వేసిందన్నారు. తమ తరపు సీనియర్ న్యాయవాది సత్యప్రసాద్ ప్రతిసారి ఎన్నికల సమయం వచ్చేవరకు జనగణనలో బీసీల కుల గణనను చేయకపోవడంతో వేలాది పదవులను బీసీలు కోల్పోయేలా తీవ్ర అన్యాయం జరుగుతుందని వాదించారన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఎన్నికల వాగ్దానం మేరకైనా బీసీలకు చట్టసభలలో 33 శాతం, స్థానిక సంస్థలలో 34 శాతం రిజర్వేషన్లు చట్టబద్ధంగా అమలు చేయాలన్నా, ముందుగా డెడికేటెడ్ కమిషన్ ద్వారా సరైన ఎంపరికల్ డేటాను సేకరించేలా, సమగ్రంగా బీసీ కులాల జనగణన జరిపించాలన్నారు. అసలు 139 బీసీ కులాలలో ఎవరు-ఎంత శాతం జనాభా ఉన్నారో తెలియకుండా, ఎవరికని-ఎంతెంత రిజర్వేషన్లు అమలు జరుపుతారని వారు ప్రశ్నించారు. బీసీ రిజర్వేషన్లకు మరో అడ్డంకిగా ఉన్న 50 శాతం సుప్రీంకోర్టు పరిమితిని అధిగమించేలా పార్లమెంటుచే మరో చట్టం చేయించాల్సి ఉందన్నారు. ఆపై పెంచిన బీసీ రిజర్వేషన్లను రాజ్యాంగం షెడ్యూల్డ్ తొమ్మిదిలో పెట్టించాలన్నారు. అలాగే బీసీ కులాలలోని అన్ని సామాజిక వర్గాలకు సమన్యాయం దక్కాలంటే విద్యా, ఉద్యోగాలలో ఏ విధంగా ఏబిసిడి వర్గీకరణ జరిగిందో అదేవిధంగా స్థానిక సంస్థల రిజర్వేషన్లను కూడా వర్గీకరించి మాత్రమే అమలు జరపాల్సి ఉందన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల గడువు ముగియుటకు అటు ఇటుగా 6 నెలల వ్యవధిలో ఎన్నికలు నిర్వహించుకునే వేసులుబాటు ఉన్నందున,మొత్తం ప్రక్రియను 2026 ఏప్రిల్ కల్లా పూర్తి చేసి, చట్టబద్ధ బీసీ రిజర్వేషన్లు అమలు జరపాలన్నారు.రాష్ట్రంలో ప్రజలు డబుల్ ఇంజన్ సర్కార్ ను అత్యధిక మెజారిటీతో ఎన్నుకున్నందున,కేంద్రంతో సంప్రదించి సదరు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయించి, బీసీల జనాభా దామాషా మేరకు రిజర్వేషన్లు అమలు జరిపి సామాజిక న్యాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఇంకా ఈ సమావేశంలో పలువురు బీసీ నాయకులు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నాగారపు గురు ఆంజనేయులు, యువజన అధ్యక్షులు సుతారం విశ్వేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు సరికొండ తిమ్మరాజు, తన్నీరు వెంకట్, ముదిరాజ్ జిల్లా నాయకులు బిల్లాకంటి శ్రీనివాసరావు, శీలం వెంకట్రావు, అమ్రోజు వెంకటేశ్వర్లు, విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు నాగోజు విజయ్ కుమార్, బొమ్మలాట సంఘ నాయకులు వనపర్తి ప్రసన్నకుమార్, రొంపిచర్ల యువజన నాయకులు బాలు, గౌడ సంఘ నాయకులు ఎరగానినరసింహారావు, జంగం సంఘ నాయకులు జల్లి ఉమాశంకర్, ఈశ్వర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# రైతన్న మీకోసం



**పెదకాకాని, నవంబర్ 24. లక్ష్యం న్యూస్:** ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు సోమవారం పెదకాకాని, నంబూరు గ్రామాలలో రైతన్న మీకోసం కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గుంటూరు ఏడిఏ ఎం.మోహన్ రావు, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రం ప్రిన్సిపాల్ ( సైంటిస్ట్) పి. వెంకట్రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏడిఏ మోహన్ రావు మాట్లాడుతూ సీఎం చంద్రబాబు సూచన మేరకు రైతులకు కలిగే పంచ సూత్రాల మేలు ఏమిటి అన్నది రైతులకు క్లుప్తంగా వివరించారు. పెదకాకాని గ్రామ ఉపసర్పంచ్ వలివేటి మురళీకృష్ణ మాట్లాడుతూ రైతులకు యూరియా గురించి ఇటువంటి అపోహ వద్దని పొన్నూరు శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ తగినంతగా రైతులకు యూరియా, డి ఏ పి అందజేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నీటి సంఘాల అధ్యక్షులు, రైతు నాయకులు పెండ్యాల శ్రీకాంత్, రైతులు ఉల్లం శ్రీనివాసరావు, కృష్ణ మునేని సాంబశివరావు, దానబోయిన నాగేశ్వరరావు, దానబోయిన శ్రీనివాసరావు, దర్శి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్లో ఉచిత నేత్ర పరీక్షలు



**గుంటూరు, నవంబరు 24(లక్ష్యం న్యూస్) :**

ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్)కు వస్తున్న ప్రజలకు ఉచిత నేత్ర పరీక్షలు జరుపుటకు ఏర్పాటు చేశారు. జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఈ మేరకు గుంటూరు సుదర్శని కంటి ఆసుపత్రి మొబైల్ యూనిట్ ను ఎస్.ఆర్ శంకరన్ సమావేశ మందిరం ఆవరణలో నేత్ర పరీక్షలు నిర్వహించుటకు అనుమతించారు. ప్రతి సోమవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు నేత్ర పరీక్షలు నిర్వహిస్తారు. జిల్లా కలెక్టర్ మొబైల్ యూనిట్ ను తనిఖీ చేశారు. సుదర్శని కంటి ఆసుపత్రి వైద్యులు డా. రాజేష్ గణేశుని వివరాలను తెలిపారు. " విజన్ ఆన్ వీల్స్" అను పిలవబడు సంచార నేత్ర వైద్యశాలను ఉపయోగించి, ప్రజలకు ఉచితంగా కంటి వైద్య శిబిరము నిర్వహిస్తున్నారు. ఈ శిబిరంలో అన్నీ రకాల కంటి పరీక్షలు జరిపి, ఉచితంగా మందులు అందిస్తామని తెలిపారు. ఆపరేషనులు అవసరమైన అర్హులైన నిరుపేదలకు ఉచితంగా కొత్తపేట సుదర్శని కంటి ఆసుపత్రిలో నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కె విజయ లక్ష్మి, సుదర్శని కంటి ఆసుపత్రి వైద్యులు డా.దుర్గా చైతన్య, డా.అదితి సిబ్బంది పాల్గొన్నారు.

# సంవత్సర కాలంగా భూమికి కొలతలు వేసే విషయంలో నిర్లక్ష్యం వహిస్తున్న తాసిల్దార్

**- తాసిల్దార్ పై చర్యలు తీసుకోవాలి ప్రజా సంఘాలు డిమాండ్**



**నరసరావుపేట నవంబర్ 24 (లక్ష్యం న్యూస్)::**

పల్నాడు జిల్లా నరసరావుపేట ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి నరసరావుపేట మండలం ములకలూరు గ్రామానికి చెందిన మాలే ఝాన్సీ ఆమె తండ్రి పుల్లయ్య ద్వారా సంక్రమించబడిన ఎనిమిదిన్నర సెంట్లు భూమి 1996లో కొనుగోలు చేసి స్వాధీనంలో ఉన్నటువంటి భూమి ఆక్రమణకు గురైందని సంవత్సరాలుగా తిరుగుతున్న మండల రెవెన్యూ అధికారులు పట్టించుకోవటం లేదని భాదితులు ప్రజా సంఘాల ద్వారా గ్రీవెన్స్ లో కలవటం జరిగింది. పిడిఎం రాష్ట్ర నాయకులు వై.వెంకటేశ్వరావు మాట్లాడుతూ ములకలూరు లో సంవత్సర కాలంగా తనకున్న భూమిని కొలతలు వేయాలని కొంత భూమి ఆక్రమణకు గురైందని వలసలుగా బ్రతుకుతెరువు కోసం పక్క ప్రాంతాలకు వెళ్ళినప్పుడు తమ భూమి ఆక్రమణకు గురైందని కనీసం నడవడానికి కూడా దారి లేకుండా కబ్జా చేశారని సచివాలయ సిబ్బంది దగ్గర నుండి మండల సర్వేయర్ లు, మండల రెవెన్యూ అధికారి, ఆర్డిఓ లకు పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ వారు పట్టించుకోకపోగా మాకు సంబంధం లేదని నిర్లక్ష్యంగా సమాధానం ఇవ్వడం వల్ల ఆ గ్రామంలో కబ్జా చేసినటువంటి వ్యక్తులు అక్రమ కేసులు బాధితులపై ఫిర్యాదు చేస్తున్నారని ఈ సమస్య గ్రామంలో వివాదాలకు తావిస్తుందని ఈ ఎనిమిదిన్నర సెంట్ల భూమిలో ముచ్చు పుల్లయ్య కుమారులు ఒకరైన ఆర్మీ వ్యక్తి ఉండటం అతను కూడా పలుమార్లు అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ పట్టించుకోకపోవడం లేదని చాలా బాధాకరమని ఈ విషయంపై వెంటనే జాయింట్ కలెక్టర్, కలెక్టర్ లు చొరవ చూపి సమస్యను సత్వరం పరిష్కరించాలని లేనిపక్షంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న రెవెన్యూ మండల అధికారికి వ్యతిరేకంగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని వాపోయారు ఈ కార్యక్రమంలో గిరిజన సంఘాల రాష్ట్ర ఉపాధ్యక్షులు కోటా నాయక్,ఎమ్మార్పిఎస్ పల్నాడు జిల్లా ఇంచార్జ్ రెడ్డి బోయిన ప్రసన్నకుమార్,పిడిఎం రాష్ట్ర నాయకులు నల్లపాటి రామారావు, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు డా గోదా జాన్ పాల్, గిరిజన సమైక్య రాష్ట్ర సహాయ కార్యదర్శి శ్రీను నాయక్, బాధితులు ముచ్చు పుల్లయ్య, ముచ్చు బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదులు స్వీకరించిన పులి






**గుంటూరు నవంబర్ 24 (లక్ష్యం న్యూస్)**

ప్రజా అర్జీలను సాధ్యమైనంత త్వరితగతిన పరిష్కరించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు మున్సిపల్ నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ప్రకటించారు .ప్రజలు గ్రీవెన్స్ డే లో మాత్రమే కాకుండా వివిధ సామాజిక మాధ్యమాల ద్వారా కూడా తమ తమ సమస్యలను విన్నవించవచ్చని అన్నారు. సోమవారం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమం జరిగింది. నగర కమిషనర్ తో పాటు అదనపు కమిషనర్ ఓబులేసు ,వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో కమిషనర్ మాట్లాడారు .ప్రతి సోమవారం మున్సిపల్ కార్పొరేషన్ లో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ జరుగుతుందన్నారు. అలాగే డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం కూడా సాగుతుందన్నారు. దాంతోపాటు నగరంలో వివిధ వర్గాల సమస్యలను సామాజిక మాధ్యమాల్లో పెట్టి పరిష్కారం పొందవచ్చునని కమిషనర్ పులి శ్రీనివాసులు సూచించారు. ముఖ్యంగా పురమిత్ర యాప్,అలాగే స్వచ్ఛత యాప్ లనుయావత్ నగర ప్రజలు తమ ఫోన్లలో డౌన్లోడ్ చేసుకోవాలని కోరారు. స్థానికంగా ఆయా సమస్యలను ఫోటోల రూపంలో వీడియోల రూపంలో,వాయిస్ మెసేజ్ ల రూపంలో పెడితే జాప్యం లేకుండా పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఆర్థిక భారంతో కూడిన పనులను నిధుల లభ్యతను బట్టి పరిష్కరిస్తామని కమిషనర్ పోలీస్ శ్రీనివాసులు వివరించారు. ప్రజా సమస్యలను అర్జీలను నిర్దేశిత గడువులోగా పరిష్కరించేందుకు అధికారులనుఆదేశించినట్టు ఆయన వివరించారు.అంతకుముందు ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. రోడ్లు ,లైట్లు, డ్రైన్లు ,ఆక్రమణలు, మంచినీరు తదితర సమస్యలపై ఫిర్యాదులు స్వీకరించారు. కోబాల్ట్ పేట ఆరవ లైనుకు చెందిన స్థానిక మహిళలు కమిషనర్ను కలిశారు. పీకల వాగు వెంట ఉన్న ఆక్రమణలతో మురుగునీరు నిలిచి, మంచినీరు కలుషితమై అంటువ్యాధులు, అనారోగ్య బారిన పడుతున్నామని, ఈప్పటికైనా చర్యలు తీసుకోవాలని కమిషనర్ను కోరారు.

# స్వర్గీయ డాక్టర్ కోడెల శివప్రసాదరావు స్టేడియంలో శానిటేషన్ డ్రైవ్

## మునిసిపాలిటీ శానిటేషన్ సిబ్బందితోపాటు ఒక కార్మికుని లాగా పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు






**నరసరావుపేట నవంబర్ 24 (లక్ష్యం న్యూస్)::**
నరసరావుపేటలోని సత్తెనపల్లి రోడ్డులో ఉన్న స్వర్గీయ డాక్టర్ కోడెల శివప్రసాద్ రావు క్రీడా ప్రాంగణంలో సోమవారం నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు ఆధ్వర్యంలో శానిటేషన్ డ్రైవ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ సిబ్బందితోపాటు ఉమ్మడి కూటమి నాయకులు పాల్గొన్నారు. ఈ నెల 30వ తేదీ నుంచి ప్రారంభం కానున్న 69వ రాష్ట్ర స్థాయి అండర్-17 బాలురు %ड% బాలికల ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీల ఏర్పాట్లు శరవేగంగా సాగుతున్నాయి. ఆదివారం (నవంబర్ 23) నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు స్టేడియంను పరిశీలించి, అన్ని సౌకర్యాలను తనిఖీ చేశారు. గ్రౌండ్ స్థితిగతులు, మార్కింగ్, గ్రాస్ క్వాలిటీ, డ్రెస్సింగ్ రూమ్స్, దర్శకుల గ్యాలరీ తదితర అంశాలను స్వయంగా పరిశీలించిన ఆయన, అధికారులతో చర్చించి పోటీలు సజావుగా జరిగేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ నేపథ్యంలోనే సోమవారం శానిటేషన్ డ్రైవ్ నిర్వహించారు. వాకింగ్ ట్రాక్ ను శుభ్రం చేశారు. సోమవారం (నవంబర్ 24) కూడా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు స్టేడియంలో స్వయంగా చీపురు పట్టి పరిసరాలను శుభ్రం చేశారు. మున్సిపాలిటీ కార్మిక సిబ్బందితో పాటు తాను కూడా ఒక సాధారణ కార్మికుని లాగా పాల్గొని శానిటేషన్ డ్రైవ్ నిర్వహించారు. క్రీడాకారులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు క్రీడా ప్రాంగణాన్ని పూర్తిగా శుభ్రం చేయాలని ఆయన ఉద్దేశం. ఈ కార్యక్రమంలో క్రీడా అధికారులు, స్థానిక నాయకులు, సీనియర్ నాయకులు గుత్త అంకమ్మ చౌదరి, క్రాంతి కుమార్, మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు. ఈ పోటీలు రాష్ట్రవ్యాప్తంగా యువ ఆటగాళ్లకు మంచి వేదికగా ఉండనున్నాయి, మరియు స్టేడియం ఏర్పాట్లు పూర్తిగా సిద్ధమవుతున్నట్లు అధికారులు తెలిపారు.

# ఘంటసాలలో రైతన్నా మీ కోసం కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి అచ్చెన్నాయుడు











**ఘంటసాల నవంబర్ 24 లక్ష్యం న్యూస్**
అవనిగడ్డ నియోజకవర్గం ఘంటసాల మండలం ఘంటసాల లో కృషి విజ్ఞాన కేంద్రంలో రైతన్న మీకోసం వారోత్సవాల ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు కింజరాపు అచ్చెన్నాయుడు, అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు,రాష్ట్ర వ్యవసాయ శాఖ స్పెషల్ సెక్రటరీ బి.రాజశేఖర్, రాష్ట్ర వ్యవసాయ శాఖ డైరెక్టర్ మనజీర్ జిలానీ, జాయింట్ కలెక్టర్ ఎం నవీన్ తదితరులు పాల్గొన్నారుతొలిత ఘంటసాల లో పలువురు రైతులతో ముఖాముఖి నిర్వహించి రైతులకు కరపత్రాలు పంపిణీ చేసిన మంత్రి


# పోరాట దీక్ష సాగించినసర్వ శిక్షాసిబ్బంది




**గుంటూరు నవంబర్ 24 (లక్ష్యంన్యూస్)**
సమస్యల పరిష్కారం కోరుతూ సర్వ శి క్షాసిబ్బంది ఆందోళన బాట పట్టారు. సోమవారం కలెక్టరేట్ వద్ద పోరాట దీక్ష ఆరంభించారు ఈ సందర్భంగా సిబ్బంది సంఘం నేత మస్తాన్రావు మాట్లాడారు. సమ్మె కాలంలో చేసుకున్న ఒప్పందాలను ప్రభుత్వం అమలు చేయాలన్నారు .ముఖ్యంగా హెచ్ఆర్ విడుదల చేయాలని, జీతభత్యాలు పెంచాలని కోరారు. పిఎఫ్, ఈఎస్ఐ తదితర సామాజిక భద్రతా చర్యలను తీసుకోవాలని కోరారు. గత ఆరేళ్లుగా అరకొర జీతాలతో కుటుంబ సమేతంగా అవస్థలు పడుతున్నామని వాపోయారు .డిప్యూటేషన్ ల పేరుతో ఒక జిల్లా ఉద్యోగులను ,మరొక జిల్లాలకు బదిలీ చేయడం ఆర్థికంగా కృంగదీస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు తమ డిమాండ్లను ఆమోదించాలని అభ్యర్థించారు. డిసెంబర్ 10న సర్వ శిక్షా కార్యాలయాన్నిముట్టడి స్తామని మస్తాన్ రావు హెచ్చరించారు .పోరాట దీక్ష శిబిరంలో ఆయన మాట్లాడారు .అనంతరం కలెక్టరేట్లో వినతి పత్రం సమర్పించారు.

# గత పాలకులు సాగును నిర్లక్ష్యం చేసి

## తమ బాగుపై శ్రద్ధ పెట్టారు : ప్రత్తిపాటి










-ఫుడ్ ప్రాసెసింగ్ విధానంతో రైతులు తమ ఉత్పత్తులకు అధిక ధరలు పొందవచ్చు.
-చంద్రబాబు ఉన్నందునే సకాలంలో రైతుల ఉత్పత్తులు కొనుగోళ్లు, మద్ధతు ధర సాధ్యమైంది.
-రైతన్నా మీకోసం కార్యక్రమంలో మాజీమంత్రి ప్రత్తిపాటి.

**నాదెండ్ల నవంబర్ 24లక్ష్యం న్యూస్**
ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఉన్నందునే సకాలంలో రైతుల ఉత్పత్తుల కొనుగోళ్లు, మద్ధతు ధరల అమలు సాధ్యమైందని, నూతన సాగు విధానాలతో రాష్ట్ర వ్యవసాయరంగాన్ని దేశానికే ఆదర్శంగా నిలపాలన్న గట్టి పట్టుదలతో సీఎం ఉన్నారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. సోమవారం మండలం కేంద్రమైన నాదెండ్ల లో కూటమిప్రభుత్వం నూతనంగా ప్రారంభించిన రైతన్నా మీకోసం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలోని రైతుల ఇళ్లకు వెళ్లిన ప్రత్తిపాటి.. ముఖ్యమంత్రి రైతాంగానికి రాసిన లేఖతో పాటు, ప్రభుత్వం అమలుచేయాలనుకుంటున్న నూతన సాగువిధానాలు.. అందించే సబ్సిడీలు, ప్రోత్సాహకాలను వారికి తెలియచేశారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన బహిరంగసభలో రైతులు, గ్రామస్తుల్ని ఉద్దేశించి మాట్లాడారు.

**గత పాలకుల అసమర్థ పాలన రాష్ట్రాన్ని రైతు ఆత్మహత్యల్లో అగ్రస్థానంలో నిలిపింది..**

వేరుకు.. కాడకు, ఆలుగడ్డకు ఉల్లిగడ్డకు తేడా తెలియని గత పాలకుల అసమర్థ పాలనతో రైతుఆత్మహత్యల్లో రాష్ట్రం దేశంలోనే అగ్రస్థానంలో నిలిచిందని, వారు తమ బాగోగులపై శ్రద్ధ పెట్టి, సాగును పూర్తిగా నిర్లక్ష్యం చేశారని ప్రత్తిపాటి చెప్పారు. రాష్ట్ర రైతులకు మేలు జరిగి.. రాష్ట్ర వ్యవసాయరంగం దేశానికే ఆదర్శంగా నిలవాలంటే చంద్రబాబు నాయకత్వంతోనే సాధ్యమవుతుందన్నారు. ఏ విధమైన వ్యాపారం చేస్తే లాభాలొస్తాయని ఆలోచించినట్టు.. వ్యవసాయంలో కూడా పరిస్థితులకు తగినట్టుగా ఏ పంట వేస్తే లాభాలు వస్తాయనే ఆలోచన రైతులు చేయాలన్నారు. పత్తి, మిరప, వంటి సాంప్రదాయ పంటల సాగుతో నష్టపోతున్న రైతాంగం, నూతన పైర్ల పెంపుపై ఆలోచన చేయాలన్నారు. గతంలో డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింక్లర్ పద్ధతిని రాష్ట్రంలోని కరువు ప్రాంత రైతాంగానికి పరిచయం చేసింది చంద్రబాబేనన్న ప్రత్తిపాటి, కొత్తదనాన్ని ప్రజలకు చేరువచేయడంలో ఆయన ఎప్పుడూ ముందుంటారన్నారు. 2019-24 మధ్య చంద్రబాబును వద్దనుకున్నందుకు రైతాంగం ఎంత నష్టపోయిందో చూశామన్నారు.

**ఫుడ్ ప్రాసెసింగ్ విధానాలతో రైతులకు అధిక లాభాలు..**

వ్యవసాయం చేసిన వ్యక్తిగా రైతుల కష్టాలు..కన్నీళ్లు తనకు తెలుసన్న ప్రత్తిపాటి.. మారుతున్న కాలం.. ఆహారపు అలవాట్లకు అనుగుణంగా రైతులుకూడా కొత్త పంటల సాగువైపు మొగ్గుచూపాలన్నారు. సరికొత్త విధానాలతో కొత్తపంటల్ని సాగుచేస్తే దిగుబడి, లాభాలు రెండూ రైతుల సొంతమవుతాయన్నా రు. అలానే పండించే ఉత్పత్తుల్ని రైతులే సొంతంగా ఫుడ్ ప్రాసిసింగ్ చేయడం ద్వారా మరిన్ని లాభాలు పొందవచ్చన్నారు. రైతులు పండించే మిర్చిని స్పైసెప్ బోర్డు వారు పొడి చేసి మార్కెట్ చేస్తున్నారని, అలానే కొన్ని దేశాల్లో కూరగాయల్ని ప్రాసెస్ చేసి ఎక్కువ కాలం నిల్వ ఉండేలా చేస్తున్నారన్నారు. అటువంటి ప్రాసెసింగ్ వ్యవస్థను రాష్ట్ర రైతాంగానికి పరిచయం చేయాలన్న ఆలోచనలో ముఖ్యమంత్రి ఉన్నారని ప్రత్తిపాటి చెప్పారు. ప్రజల ఆహారపు అలవాట్లు మారాయన్న ప్రత్తిపాటి ... గతంలోబియ్యం తినేవారు ఇప్పుడు కొర్రలు, అరికెలు, రాగులు వంటివి తీసుకుంటున్నారన్నారు. అపరాలు, ఉద్యాన, కూరగాయల పంటల సాగుతో ఎక్కువ లాభాలు వస్తాయని, ఆ దిశగా రైతులు వ్యవసాయ శాఖ సూచనలు పాటించాలన్నారు. రైతన్నా మీకోసం కార్యక్రమంలో భాగంగా తమ ఇళ్లకు వచ్చే వ్యవసాయ సిబ్బంది సేవల్ని రైతాంగం సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం సబ్సిడీపై అందించే శనగలను రైతులకు పంపిణీ చేసిన ప్రత్తిపాటి.. అనంతరం గ్రామరైతులతో ప్రత్యేకంగా మాట్లాడారు. టార్పాలిన్, సిల్పాలిన్ పట్టలు, తైవాన్ స్ప్రేయర్లు కావాలని, పత్తి కొనుగోళ్లలో జాప్యాన్ని నివారించాలని ఈ సందర్భంగా రైతులు ప్రత్తిపాటిని కోరారు. రైతులు కోరేవి వీలైనంత త్వరగా వారికి అందేలా చూడాలని, ఉన్నతాధికారులకు పరిస్థితులు వివరించి క్షేత్రస్థాయిలో ప్రతి రైతుకు మేలు జరిగేలా చూడాలని ఈ సందర్భంగా స్థానిక వ్యవసాయ అధికారులకు ప్రత్తిపాటి సూచించారు. కార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మండల పార్టీ అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ, జవ్వాజి మధన్ మోహన్, కామినేని సాయిబాబు, తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి గుర్రం నాగపూర్ణ చంద్రరావు.జిల్లా రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, సొసైటీ చైర్మన్ నల్లమోతు హరిబాబు, రైతు నాయకులు యనమదల సూర్య నారాయణ, డిఏవో జగ్గారావు, అగ్రికల్చర్ అధికారులు, టీడీపీ నాయకులు, కూటమి నాయకులు, పాల్గొన్నారు.

# సాగుకు సాంకేతికత తోడైతే అద్భుతాలు

- రైతును రోడ్డు పాలు చేసిన ఘనుడు జగన్ రెడ్డి.
-వరికపూడిశెల నిర్మించకుంటే రాజకీయ సన్యాసమే.
- రైతన్న మీకోసం కార్యక్రమంలో ఎమ్మెల్యే జూలకంటి.

**వెల్దుర్తి : నవంబర్ 24 ( లక్ష్యం న్యూస్ )**
సాగుకు సాంకేతికత తోడైతే అద్భుతాలు సృష్టించవచ్చునని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. సోమవారం మండల పరిధిలోని శిరిగిరిపాడు గ్రామంలో కూటమి ప్రభుత్వం ఆదేశాల మేరకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతన్నా మీకోసం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా స్థానిక ఆంజనేయ స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వేదికపై రైతన్నా మీకోసం కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలో పర్యటించి, రైతన్న మీకోసం కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం, వ్యవసాయంలో తీసుకోవాల్సిన మెలకువలను గురించి రైతులకు వివరిస్తూ.., కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ..రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపేట వేస్తుందని.., రైతును రాజును చేయడం కోసమే రైతన్నా మీకోసం కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. వారం రోజుల్లో రైతు స్థితిగతులను టెక్నాలజీకి అనుసంధానం చేయడనే ధ్యేయంగా అధికారులు.., కూటమి పార్టీల నాయకులు పనిచేస్తారని స్పష్టం చేశారు. రైతులను అన్నివిధాలుగా ఆదుకోవడం కోసం సీఎం చంద్రబాబు, మంత్రి అచ్చెంనాయుడు నిరంతరం శ్రమిస్తున్నారని, వ్యవసాయాన్ని సాంకేతికతను అనుసంధానం చేయడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని వెల్లడించారు.

**రైతును రోడ్డు పాలు చేసిన ఘనుడు జగన్ రెడ్డి**

2014 - 2019 టిడిపి ప్రభుత్వం లో రైతుకు 33 రకాల సంక్షేమ పథకాలను అందించి అక్కున చేర్చుకుందని ఎమ్మెల్యే జూలకంటి గుర్తు చేశారు. జగన్ రెడ్డి రద్దు చేసిన ప్రతి ఒక్క పథకాన్ని కూటమి ప్రభుత్వం తిరిగి అమలు చేస్తుందని వివరించారు. సాగుకు అవసరమైన అన్ని రకాల యంత్రాలు సబ్సిడీపై అందిస్తున్నామన్నారు. పంట గిట్టుబాటు ధరలు, ధరల స్థిరీకరణ నిధి, పంట భీమా, సబ్సిడీపై యంత్రాలు అందించేందుకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని చెప్పుకొచ్చారు.

**వరికపూడిశెల నిర్మించకుంటే రాజకీయ సన్యాసమే.**

వరికపూడిశెల నిర్మించకుంటే రాజకీయ సన్యాసాన్ని తీసుకునేందుకైనా వెనకాడనని ఎమ్మెల్యే జూలకంటి భీష్మించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ప్రాజెక్టు నిర్మాణానికి అడ్డంకులుగా మారిన కీలక అనుమతులను కేంద్రంతో మాట్లాడి, లైన్ క్లియర్ చేసిందని చెప్పారు. 84 వేల ఎకరాల సాగునీటి, లక్షలాదిమందికి తాగునీటి అవసరాలను తీర్చే ఒకబృహత్తర ప్రాజెక్ట్ వరికపూడిశెల అని ఆయన ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జగదీశ్వర్ రెడ్డి, తహశీల్దార్ రాజశేఖర్ నాయక్, ఏవో బాలాజీ గంగాధర్, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఎంఏఎం కాలేజ్ ఆఫ్ ఫార్మసీ లో 77వ ఎన్ సి సి డే వేడుకలు

**- ముఖ్య అతిథులుగా పాల్గొన్న డి.ఎస్.పి హనుమంతరావు, వన్ టౌన్ సీఐ ఫిరోజ్, ఎంఏఎం విద్యాసంస్థల అధినేత శేషగిరిరావు**

**నరసరావుపేట నవంబర్ 24 (లక్ష్యం న్యూస్)::**
ఎం ఏ ఎం కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో 77వ ఎన్సిసి డే అత్యంత ఘనంగా నిర్వహించరూ ఎంఏఎం కళాశాల డైరెక్టర్ దరువూరి శ్రావ్య మాట్లడుతూ ప్రతి సంవత్సరం నవంబర్ నాలుగో ఆదివారం నాడు నేషనల్ క్యాడెట్ కార్ప్స్ (ఎన్సిసి) డేని జరుపుకుంటారు.1948లో నవంబర్ నెల నాలుగో ఆదివారం నాడు ఢిల్లీలో మొట్టమొదటి ఎన్ సి సి యూనిట్ స్థాపించబడింది. ఈ రోజును సాంప్రదాయకంగా ఎన్ సి సి డేగా నిర్వహిస్తారు.రోజున క్యాడెట్లు దేశవ్యాప్తంగా కవాతులు, రక్తదాన శిబిరాలు, స్వచ్ఛత కార్యక్రమాలు, యుద్ధ వీరులకు నివాళులు అర్పించడం వంటి అనేక సామాజిక సేవా కార్యక్రమాలు, పతక పెరేడ్,సాంస్కృతిక కార్యక్రమాలు,దేశభక్తి, గీతాలు, ఎన్ సి సి పిరమిడ్స్ సేవ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో చీరాల బేటలియన్ హవల్దార్ మేజర్ రమేష్, హవల్దార్ షంషేర్ సింగ్, యస్ ఎన్ యస్ కళాశాల ఎన్ సీ సి ఆఫీసర్ మేజర్ బి ఎస్ ఆర్ కె రాజు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మంచినేని.ప్రసాద్ రావు, ఎన్ సి సి ఆఫీసర్ జాజుల శంకర్










# నీడ్స్ సొసైటీ ఆధ్వర్యంలో బాల్యవివాహాలపై అవగాహన సదస్సు





**నాదెండ్ల నవంబర్ 24 (లక్ష్యం న్యూస్)::** మండల కేంద్రమైన నాదెండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో న్యూ ఎడ్యుకేషనల్ అండ్ ఎకనామిక్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.వీరి ముఖ్య లక్ష్యం బాల్యవివాహాలు ఆరికట్టటం, బాల కార్మిక వ్యవస్త ను నిర్మూలించడం, బాలల అక్రమ రవాణా వంటి కార్యక్రమాలపై అవగాహన సదస్సులు పల్నాడు జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నామని అందులో భాగంగా నాదెండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందుఅవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగిందని కోఆర్డినేటర్ రవికుమార్ అన్నారు. మహిళా పోలీస్ నదియా సుల్తానా మాట్లాడుతూబాల్య వివాహాలు చేసుకున్న వారికి, చేసిన వారికి, చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఎన్ ఎం కృపా, ఆశా వర్కర్ రామ, న్యూ ఎడ్యుకేషన్ అండ్ ఎకనామిక్ డెవలప్మెంట్ కమ్యూనిటీ సోషల్ వర్క్ మందా ప్రేమ్ కుమార్, శంకర్ రెడ్డి, హై స్కూల్ హెడ్మాస్టర్, టీచర్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన లక్ష్యంగా కూటమి ప్రభుత్వం

- ఎస్ఎన్ గొల్లపాలెం, ఘంటలమ్మపాలెంలో రహదారి అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన
- మంత్రి కొల్లు రవీంద్ర

**మచిలీపట్నం: నవంబరు 24, లక్ష్యం న్యూస్**

గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.సోమవారం ఉదయం మంత్రి, ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావుతో కలిసి మచిలీపట్నం మండలంలోని సుల్తా నగరం నుండి ఎస్ఎన్ గొల్లపాలెం గ్రామం వరకు నాబార్డు నిధులతో చేపడుతున్న బీటీ రోడ్డు నిర్మాణానికి గ్రామంలో శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దాదాపు రూ.కోటి నాబార్డు నిధులతో మండలంలోని సుల్తానగరం నుండి ఎస్ఎన్ గొల్లపాలెం గ్రామం వరకు 1.350 కిలోమీటర్ల మేర బీటీ రోడ్డును అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లో రూ.50 కోట్ల నిధులను ఖర్చు చేసి సీసీ రోడ్ల నిర్మాణం వంటి వివిధ అభివృద్ధి పనులను చేపట్టామన్నారు.గ్రామంలో రూ.60 లక్షల వ్యయంతో సిసి రోడ్లు పూర్తి చేశామని, త్వరలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నిధులతో డ్రైనేజీలు నిర్మిస్తామని, ఇంటింటికి తాగునీటి వసతి కల్పిస్తామని మంత్రి గ్రామస్తులకు హామీ ఇచ్చారు. అదేవిధంగా ఇళ్లు లేని నిరుపేదలకు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు స్థలాలు మంజూరు చేస్తామన్నారు. ఇప్పటికే ఇళ్ల స్థలాలు మంజూరైన వారు నిర్మించుకోవాలని చెబుతూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలకు ప్రభుత్వం అదనపు ఆర్థిక సహాయం అందిస్తుందని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.రోడ్డు నిర్మాణం పూర్తయిన తర్వాత ట్రాక్టర్ దమ్ము చక్రాలతో తిప్పి రహదారులు పాడుచేయకుండా బాధ్యతగా వ్యవహరించాలని గ్రామస్తులకు చెబుతూ అందుకు ప్రత్యామ్నాయంగా దమ్ము చక్రాలకు పట్టీలు వేసుకోవాలని సూచించారు. ఈ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించి రహదారి ధ్వంసానికి కారకులైన వారిపై కఠిన చర్యలు



తీసుకోవాలని అధికారులకు సూచించారు. రహదారి నిర్మాణ నాణ్యతలో రాజీ పడకుండా అభివృద్ధి చేయాలని కాంట్రాక్టర్కు సూచించారు.ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ పని చేస్తోందన్నారు. గుంతలరహిత ఆంధ్రప్రదేశ్ కార్యక్రమం ద్వారా జిల్లాలో ఇప్పటికే పలు రహదారులను అభివృద్ధి చేసిన సందర్భాన్ని ఆయన గుర్తు చేశారు.

**ఘంటలమ్మపాలెంలో రహదారి అభివృద్ధి పనులకు శంకుస్థాపన:**

సోమవారం ఉదయం మంత్రి కొల్లు రవీంద్ర మండలంలోని ఘంటలమ్మపాలెంలో నాబార్డు నిధులు రూ.75 లక్షల వ్యయంతో రహదారి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు.

అనంతరం ఆయన గ్రామంలోని వినాయక దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన సభలో మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం, దాదాపు 1.30 కిలోమీటర్ల ఘంటలమ్మపాలెం రహదారి అభివృద్ధికి నాబార్డు నిధులు వెచ్చిస్తున్నామని, త్వరలో సంబంధిత పనులు పూర్తి చేస్తామన్నారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని, సిసి రోడ్లు చాలా వరకు పూర్తి చేశామని, త్వరలో డ్రైనేజీలను కూడా అభివృద్ధి చేస్తామన్నారు. అభివృద్ధితోపాటు సంక్షేమాన్ని అమలు చేస్తున్నామని తెలుపుతూ, రాష్ట్రంలో దాదాపు 64 లక్షల మంది లబ్ధిదారులకు సకాలంలో పింఛన్లు అందిస్తున్నామని, మహిళలకు ఉచిత గ్యాస్, ఉచిత బస్సు ప్రయాణం, విద్యార్థులకు తల్లికి వందనం, రైతులకు



అన్నదాత సుఖీభవ వంటి పథకాలను అమలు చేసి ఎంతో లబ్ధిని చేకూర్చామన్నారు. ఇటీవల విశాఖపట్నంలో జరిగిన పెట్టుబడుల సదస్సులో ఏపీకి దాదాపు 13.5 లక్షల కోట్ల పెట్టుబడులు రానున్నాయని, తద్వారా రాష్ట్రంలో 18 లక్షల మంది యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని వివరించారు. 2026లో మచిలీపట్నం పోర్టు నిర్మాణం పూర్తికానున్నదని దానికి అనుబంధంగా గోవా షిప్ యార్డ్ వారు దాదాపు 6వేల కోట్ల పెట్టుబడితో మచిలీపట్నంలో షిప్ యార్డు పరిశ్రమ ఏర్పాటుకు ముందుకొస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా రూ.40 కోట్లతో చేనేత పరిశ్రమ క్లస్టర్ ఏర్పాటు, కెమికల్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయనున్నారని వివరించారు. మచిలీపట్నం విజయవాడ జాతీయ రహదారిని ఆరు లైన్ల వరుసతో విస్తరించి అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. త్వరలో గ్రామంలో జల్జీవన్ మిషన్ పథకం ద్వారా ఇంటింటికి తాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు.కార్యక్రమంలో మచిలీపట్నం మార్కెట్ యార్డ్ చైర్మన్ కుంచె దుర్గాప్రసాద్ (నాని), మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, మాజీ జెడ్పిటిసి లంకే నారాయణ ప్రసాద్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గోపు సత్యనారాయణ, దక్షిణ మండల తహసీల్దారు మధుసూదనరావు, రహదారులు భవనాల శాఖ ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్ శ్రీనివాసరావు, సోమశేఖర్, మధు, అమ్మిశెట్టి శివ, వేణు తదితర కూటమి నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే అరవిందబాబు సారథ్యంలో సి.ఎస్.ఆర్ ద్వారా అభివృద్ధి

## -ఎస్సీ ఎస్టీ బీసీ హాస్టల్ సిబ్బందికి 40 కంప్యూటర్లు బహుకరణ

నరసరావుపేట నవంబర్ 24 (లక్ష్యం న్యూస్)::
నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవిందబాబు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (%జూ=%) కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషిస్తున్నారు. ఇటీవల హైదరాబాదులో జరిగిన దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద సి ఎస్ ఆర్ సమ్మిట్‌లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన, తన నియోజకవర్గ అభివృద్ధికి కార్పొరేట్ సంస్థల సహకారాన్ని కోరారు. దీని ఫలితంగా పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కార్పొరేట్ సంస్థలు సి ఎస్ ఆర్ ద్వారా కంప్యూటర్ సిస్టమ్స్ మరియు బ్లాంకెట్స్ పంపిణీ చేశాయి, ఇందులో ఎమ్మెల్యే అరవిందబాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.హైదరాబాదులోని శిల్పకళా వేదికలో నవంబర్ 12న జరిగిన సి ఎస్ ఆర్ సమ్మిట్ - 2వ ఎడిషన్‌లో డాక్టర్ చదలవాడ అరవిందబాబు మాట్లాడుతూ, కార్పొరేట్ వ్యాపారవేత్తలు సమాజ సేవను తప్పనిసరిగా చేపట్టాలని పిలుపునిచ్చారు. "%జూ=% అనేది కేవలం చట్టం మాత్రమే కాదు, ప్రతి వ్యాపారవేత్త యొక్క నైతిక బాధ్యత. పర్యావరణ



పరిరక్షణ, ఉద్యోగుల సంక్షేమం, పారదర్శకతకు ప్రాధాన్యత ఇవ్వాలి. వ్యాపార లాభాల్లో 2 శాతం నిధులను సమాజానికి పంచాలి" అని ఆయన అన్నారు. నరసరావుపేట నియోజకవర్గంలో రోడ్లు, విద్య, ఆరోగ్యం, సాగునీటి సరఫరా, మహిళా సాధికారత వంటి అభివృద్ధి పనులకు %జూ=% నిధులు ఎంతో ఉపయోగపడతాయని వివరించారు. కార్పొరేట్ సంస్థలు, ఎన్జీవో ల మధ్య సహకారం గ్రామీణ ప్రాంతాల్లో గొప్ప మార్పు తెస్తుందని చెప్పారు. ఈ సమ్మిట్‌లో సి ఎస్ ఆర్ ప్రతినిధులను నరసరావుపేట నియోజకవర్గంలో పర్యటించాలని కోరిన ఎమ్మెల్యే, స్థానిక అవసరాలను అర్థం చేసుకుని జాయింట్ ప్రాజెక్టులు ప్రారంభించాలని



సూచించారు. దీని నేపథ్యంలోనే కార్పొరేట్ ప్రతినిధులు నరసరావుపేటలో పర్యటించి, ఎస్సీ ఎస్టీ బీసీ హాస్టల్స్‌లో కంప్యూటర్ల అవసరాన్ని గుర్తించారు. సి ఎస్ ఆర్ నిధులతో 40 కంప్యూటర్లను బహుకరించారు. సోమవారం పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు, ఇన్‌చార్జి కలెక్టర్ సూరజ్ ధనుంజయ, డి ఆర్వో మురళి సమక్షంలో ఈ కంప్యూటర్లను హాస్టల్ సిబ్బందికి అందజేశారు. డాక్టర్ చదలవాడ అరవిందబాబు సారథ్యంలో జరుగుతున్న ఈ సి ఎస్ ఆర్ కార్యక్రమాలు నియోజకవర్గ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# కారంపూడి పల్నాటి ఉత్సవాలలో అపశ్రుతి

- విద్యుత్ షాక్ కు గురైన ఇద్దరు ఆచరవంతులు
- ఒకరు మృతి మరొకరి పరిస్థితి విషమం గుంటూరుకి తరలింపు
- మృతుడు చిలకలూరిపేటకు చెందిన పల్లపు. జాలనరసింహం గా గుర్తింపు

**మాచర్ల ఇంచార్జ్ : 24 నవంబర్ ( లక్ష్యం న్యూస్)**

కారంపూడి పల్నాటి వీరుల ఉత్సవాల చివరిరోజు అయిన కల్లిపాడు రోజు అపశ్రుతి చోటు చేసుకోవటం దురదృష్టకరం అని దైవలు కడిగేందుకు ఆచరవంతులు నాగులేరులో దిగడంతో అదే సమయంలో విద్యుత్ వైర్ తగిలి నాగులేరులో పడటంతో ఇద్దరు ఆచరవంతులు విద్యుత్ షాక్ కు గురయ్యారు చిలకలూరిపేట కు చెందిన పల్లపు జాలనరసింహం. (45) మృతి చెందడంతో తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యానని, మరొకరు ప్రకాశం జిల్లా పుల్లలచెరువుకు



చెందిన ఆచరవంతుడు అంకారావు. తీవ్ర గాయాలు కావటం తనను కనిచివేసిందని పత్రికా విలేకరుల సమావేశంలో యాగంటి మల్లికార్జున్ రావు వెల్లడించారు.. అంకారావు పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం గుంటూరు తరలించారని మాచర్ల ఎమ్మెల్యే శ్రీ జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ఇప్పటికే వైద్యులతో మాట్లాడి మెరుగైన చికిత్స అందించాలి అని కోరడం జరిగింది అని యాగంటి వెల్లడించారు.. విద్యుత్ శాఖ అధికారులతో ఈరోజు యాగంటి ఫోన్లో సంభాషించి విద్యుత్ శాఖ నుంచి చనిపోయిన నరసింహం కుటుంబానికి నష్టపరిహారం అందిస్తారా అని తెలుసుకోగా విద్యుత్ శాఖ వారు 5 లక్షలు అందించడం జరుగుతుందని మరియు తీవ్రంగా గాయపడిన అంకారావు కి కోడా గాయాలు తీవ్రతలు బట్టి రెండు నుంచి మూడు లక్షలు ఇవ్వటం జరుగుతుందని విద్యుత్ శాఖ అధికారులు తెలియజేశారని అలాగే కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా వారి కుటుంబానికి అండగా ఉండి న్యాయం చేస్తారని యాగంటి మల్లికార్జున రావు గారు పత్రికా విలేకరులకు తెలియజేశారు..

# రెండోదశ టిడ్కో ఇళ్ల నిర్మాణం సకల సౌకర్యాలతో పూర్తి కావాలి : ప్రత్తిపాటి

## –పట్టణంలోని ఎన్టీఆర్ నగర్ లో రెండో దశలో నిర్మిస్తున్న టిడ్కోగృహ సముదాయంలో రూ.7.18 కోట్లతో చేపట్టిన మౌలిక వసతుల కల్పన పనులకు శంకుస్థాపన చేసిన మాజీమంత్రి ప్రత్తిపాటి.

**చిలకలూరిపేట నవంబర్ 24 లక్ష్యంన్యూస్**

గతంలో టీడీపీ ప్రభుత్వంలో తొలిదశలో పూర్తిచేసిన టిడ్కో ఇళ్లను ఇప్పటికే లబ్ధిదారులకు కేటాయించడం జరిగిందని, రెండోదశలో నిర్మిస్తున్న 1008 ఇళ్లనిర్మాణం, మౌలిక వసతుల కల్పనను మార్చినాటికి పూర్తిచేయాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అధికారుల్ని ఆదేశించారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో టీడీపీ హయాంలో మంజూరైన ఇళ్లనిర్మాణం నేటికీ అసంపూర్తిగా మిగలడం దురదృష్టకరమని ప్రత్తిపాటి వ్యాఖ్యానించారు. సోమవారం ఆయన స్థానిక ఎన్టీఆర్ నగర్లో నిర్మిస్తున్న రెండో దశ టిడ్కో గృహాల్లో రూ.718 కోట్లతో చేపట్టిన మౌలిక వసతుల కల్పన పనులకు కూటమినాయకులు, అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు.

**మంత్రిగా ఉన్నప్పుడు ప్రారంభించిన 1008 టిడ్కోఇళ్లనిర్మాణం.. వైసీపీ హయాంలో పునాదుల దశ కూడా పూర్తికాలేదు..**

తాను మంత్రిగా ఉన్నప్పుడే రెండోదశకింద నాటి టీడీపీ ప్రభుత్వం 1008 టిడ్కో ఇళ్లు మంజూరు చేసిందని, అప్పుడు ప్రారంభించిన నిర్మాణపనుల్ని వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లలో పునాదులు కూడా పూర్తిచేయలేకపోయిందని ప్రత్తిపాటి చెప్పారు. ప్రస్తుతం జరుగుతున్న మౌలిక వసతుల కల్పనలో భాగంగా రోడ్లు, డ్రైన్లనిర్మాణం, విద్యుత్..తాగునీటి సౌకర్యంతో పాటు అన్నిరకాల ఏర్పాట్లపై కూటమిప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. పనుల నాణ్యతను అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించాలని, లోపాలు లేకుండా ప్రమాణాలకు తగినట్టుగా అన్నిపనులు సకాలంలో పూర్తయ్యేలా చూడాలని ప్రత్తిపాటి సూచించారు. పనుల నిర్వహణ, నాణ్యతలో ప్రభుత్వ మార్గదర్శకాలను విధిగా అమలుచేయాల్సిన బాధ్యత కాంట్రాక్ట్ సంస్థదేనని, సంస్థ ప్రతినిధులు ప్రజల ఆకాంక్షలను దృష్టిలో పెట్టుకోవాలన్నారు. ఇప్పటికే లబ్ధిదారులు నివాసముంటున్న టిడ్కో గృహాల్లో తలెత్తే చిన్నచిన్న సమస్యల పరిష్కారానికి నివాసముండేవారే కమిటీలుగా ఏర్పడి తమ ఇబ్బందుల్ని అధిగమించడంపై





దృష్టి పెట్టాలని, ఆ దిశగా అధికారులతో సమన్వయం చేసుకోవాలని ప్రత్తిపాటి సూచించారు. కార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి బాబు, టీడీపీ నాయకులు వినాయకరావు, మున్సిపల్ కౌన్సిలర్లు, కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# రైతులకు అండగా నిలిచేందుకే రైతన్న మీకోసం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి

**చల్లపల్లి నవంబర్ 24 లక్ష్యం న్యూస్**



రైతులకు అనునిత్యం అండగా నిలిచేందుకే రైతన్నా మీ కోసం కార్యక్రమం ద్వారా పంచ సూత్రాలు అమలు చేయనున్నట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రకటించారు. ఘంటసాలలో రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన రైతన్నా మీ కోసం కార్యక్రమాన్ని మంత్రి అచ్చెన్నాయుడు, ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ప్రారంభించారు. పంచాయతీ కార్యాలయం వద్ద రైతులతో ముఖాముఖి నిర్వహించి వారికి రైతన్నా మీ కోసం కార్యక్రమం ప్రాముఖ్యత వివరించారు. కృషి విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన సభలో మంత్రి ప్రసంగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం రైతన్న కోసం నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వం నుంచి మద్దతును ప్రాధాన్యత అంశాలుగా తీసుకుని ప్రణాళికతో ముందుకు సాగుతున్నట్లు వివరించారు. ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ ఘంటసాల వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలకు స్వంత భవనాలు నిర్మించాలని, భావదేవరపల్లి మత్స్య పాలిటెక్నిక్ కళాశాలకు మరిన్ని హంగులు సమకూర్చాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే విజ్ఞప్తి మేరకు మంత్రి అచ్చెన్నాయుడు వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల ప్రస్తుత ప్రాంగణం పరిశీలించి, విద్యార్థులతో మాట్లాడారు. నూతన భవనం మంజూరుకు కృషి చేస్తామన్నారు.

# సమస్యలపై ప్రజల నుండి అర్జీలు స్వీకరించిన కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ







**మచిలీపట్నం నవంబర్ 24 లక్ష్యం న్యూస్**

మచిలీపట్నం జిల్లా కలెక్టరేట్లో సోమవారం నిర్వహించిన మీకోసం కార్యక్రమంలో భాగంగా ప్రజల నుండి సమస్యలతో కూడిన అర్జీలను జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ స్వీకరించారు ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్ మీ కోసం కార్యాలయంలో నిర్వహించే మీకోసం కార్యక్రమంలో భాగంగా వివిధ శాఖల జిల్లా ఉన్నతాధికారులు సమావేశం అవుతారు ఈ సమావేశంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి గత కొంత కాలం నుండి పరిష్కారానికి నోచుకోని సమస్యలను అర్జీల రూపంలో జిల్లా కలెక్టర్కు తో పాటు ఉన్నతాధికారులకు అందించడం జరుగుతుంది. మీ కోసం లో వచ్చిన అర్జీల పై తక్షణ చర్య నిమిత్తం ఆయా శాఖల అధికారులకు కలెక్టర్ పంపించడం తక్షణ చర్య తీసుకునేలా ఆదేశాలు జారీ చేస్తారు దీంతో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు సోమవారం ఉదయాన్నే మచిలీపట్నం కలెక్టరేట్ కు చేరుకుని వారి సమస్యలతో కూడిన అర్జీలను అధికారులకు అందించడం జరుగుతుంది. దీంతో గత కొంతకాలం నుండి పరిష్కారానికి నోచుకోని కొన్ని సమస్యలు పరిష్కారం అవుతున్నాయి అని పలువురు అర్జీదారులు తెలుపుతున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం నిర్వహించిన మీకోసం కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి సమస్యలతో కూడిన అర్జీలను అధికారులకు అందించారు

# తుఫాను ఆందోళనతో ధాన్యం దళారుల పాలు చేసుకోవద్దు

- తేమ శాతం తగ్గించుకుని కొనుగోలు కేంద్రాల్లో విక్రయించుకోండి
- చల్లపల్లి తహాశీల్దార్ డి.వనజాక్షి



**చల్లపల్లి నవంబర్ 24 లక్ష్యం న్యూస్**

చల్లపల్లి : తుఫాను ఆందోళనతో రైతులు ధాన్యాన్ని దళారుల పాలు చేసుకోవద్దని చల్లపల్లి తహాశీల్దార్ డి.వనజాక్షి రైతులకు సూచించారు. సోమవారం జాతీయ రహదారిపై ధాన్యం ఆరబెట్టుకున్న రైతులు, యంత్రంతో వరి కోతలు కోయిస్తున్న రైతులను కలిసి వారితో మాట్లాడారు. తుఫాను ప్రభావం పెద్దగా ఉండకపోవచ్చన్నారు. హడావుడిగా కోతలు పూర్తిచేసిన వారు దళారులను ఆశ్రయించి తక్కువ ధరకు పంటను అమ్ముకోవద్దని చెప్పారు. ధాన్యం తేమ శాతం తగ్గించుకుని ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలో విక్రయించుకోవాలని కోరారు. తేమ శాతంలో ఇబ్బందులు ఎదురైతే తమను సంప్రదించాలని సూచించారు.

# ఆచరవంతుడు జలనరసింహం అకాల మరణం పల్నాడు పిఠానికి తీరనిలోటు

**నరసింహం మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించిన పల్నాడు పీఠం నిర్వాహకులు విజయ్ కుమార్**

**కారంపూడి, నవంబర్ 24 (లక్ష్యం న్యూస్)**



పల్నాటి ఉత్సవాల చివరిరోజు అయిన కల్లిపాడు రోజు దైవలను నాగులేరులో శుభ్రపరుస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ వైర్ తెగి నాగులేరులో పడటంతో విద్యుత్ షాక్ కు గురై ఆచరవంతుడు జలనరసింహం మృతిచెందాడు. ఈ నేపథ్యంలో గుంటూరులో పోస్టుమార్టం అనంతరం జలనరసింహం మృతదేహాన్ని పల్నాడు వీరచారపీఠం నిర్వాహకులు బోగ్గరం. విజయ్ కుమార్ సందర్శించి నివాళులు అర్పించి కుటుంబసభ్యులను పరామర్శించారు. జలనరసింహం మృతి పల్నాడు పిఠానికి తీరనిలోటు అని అయన అన్నారు. మృతుని కుటుంబానికి పల్నాడు పీఠం ఎప్పుడు అండగా ఉంటుందని కుటుంబసభ్యులకు పీఠం నిర్వాహకులు భరోసా ఇచ్చారు. అనంతరం జలనరసింహం అంత్యక్రియలలో పీఠం నిర్వాహకులు విజయ్ కుమార్ పాల్గొన్నారు.

# నేడు రెంటచింతలలో "రైతన్నా మీ కోసం".



**మాచర్ల ఇంచార్జ్ /రెంటచింతల 24 నవంబర్ ( లక్ష్యం న్యూస్ )**

రైతు సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం వినూత్నంగా చేపట్టిన రైతన్న మీకోసం కార్యక్రమాన్ని రెంటచింతల మండల కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు మాచర్ల శాసన సభ్యుల జూలకంటి బ్రహ్మానందరెడ్డి సోమవారం ఓ ప్రకటనలో వెల్లడించారు. మంగళవారం ఉదయం 9 గంటలకు స్థానిక ఆంజనేయస్వామి మాన్యంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో చేపట్టే ఈ కార్యక్రమంలో రైతులు, ప్రజలు, అధికారులు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొని, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# వి.జె డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్

## ప్రత్యేక శిబిరం ప్రారంభం




**మంగళగిరి నవంబర్ 24 ( లక్ష్యం న్యూస్ )**

వి.జె డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్%-%2 ఆధ్వర్యంలో ద్వారకానగర్‌లో ప్రత్యేక శిబిరం సోమవారం ప్రారంభమైంది. శిబిరాన్ని కళాశాల సెక్రటరీ %ఌ% కరస్పాండెంట్ ప్రెగడ రాజశేఖర్ ప్రారంభించారు. వారం రోజులపాటు నిర్వహించనున్న ఈ శిబిరంలో సామాజిక సేవా కార్యక్రమాలు, అవగాహన సదస్సులు, విద్యా ప్రచారం కార్యక్రమాలు చేపడతామని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి గోచిపాత సురేష్ బాబు తెలిపారు. శిబిరం మొదటి రోజున మహిళా విద్యపై అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన ద్వారకానగర్ సచివాలయం వార్డు వెల్ఫేర్ సెక్రెటరీ ఎస్. సుమలత మాట్లాడుతూ మహిళా విద్య సమాజంలో ఆర్థిక స్వావలంబనకు, కుటుంబ అభివృద్ధికి, పేదరిక నిర్మూలనకు కీలకమని పేర్కొన్నారు. విద్య ద్వారా మహిళలు ఉద్యోగావకాశాలు పొందడంతో పాటు సామాజికంగా బలపడతారని చెప్పారు. మరొక అతిథి సచివాలయం అడ్మిన్ సెక్రటరీ భాను ప్రకాష్ మాట్లాడుతూ మహిళా విద్య ద్వారా బాల్యవివాహాలు, వరకట్నం, లింగ వివక్ష వంటి సామాజిక సమస్యలను తగ్గించవచ్చని అభిప్రాయపడ్డారు. చదువుకున్న మహిళ సమాజాన్ని మార్పు దిశగా నడిపించగలదని అన్నారు. కళాశాల కరస్పాండెంట్ ప్రెగడ రాజశేఖర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న బేటీ బచావో%-%బేటీ పడావో, సర్వ శిక్షా అభియాన్, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు, మహిళా విద్యార్థుల కోసం ప్రత్యేక స్కాలర్‌షిప్‌లు, ఉచిత పాఠ్యపుస్తకాలు, సైకిల్ పథకాలు వంటి పథకాలను వినియోగించుకొని ప్రతి మహిళా విద్యను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ నాదెళ్ల శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపల్ గంజి లక్ష్మీ, ప్రోగ్రాం అధికారులు గోచిపాత సురేష్ బాబు, శిఖ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ కార్యక్రమాన్ని జయప్రదం చేద్దాం

## : ఏఐసిసి జనరల్ సెక్రెటరీ కుర్షిదా




నరసరావుపేట నవంబర్ 24 (లక్ష్యం న్యూస్)::పల్నాడు జిల్లా లో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ కార్యక్రమానికి రాజస్థాన్ రాష్ట్రంలోని ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే శిఖ మీల్ బరల ఈనెల 26న విచ్చేయనున్నారని గ్రామ వార్డు స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఏఐసిసి జనరల్ సెక్రెటరీ మరియు పల్నాడు జిల్లా కాంగ్రెస్ పార్టీ అబ్జర్వర్ కుర్షిదా అన్నారు. ఈరోజు పల్నాడు జిల్లా డిసిసి కార్యాలయంలో జరిగిన సమావేశానికి పల్నాడు జిల్లా డిసిసి అధ్యక్షులు గర్నెపూడి అలెగ్జాండర్ సుధాకర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐసీసీ జనరల్ సెక్రటరీ కుర్షిదా మరియు పీసీసీ జనరల్ సెక్రటరీ తోట శివ నాగేశ్వరావు పల్నాడు జిల్లా అబ్జర్వర్లుగా నియమితులై ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ఈనెల 26 నుండి జరగనున్న కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సత్తనపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చుక్క చంద్రపాల్, చిలకలూరిపేట కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మద్దూరి రాధాకృష్ణ, వినుకొండ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బోయపాటి రామాంజనేయులు, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ నాయకులు ఎస్ ఎం బాషా, కృష్ణ, సత్యం, రవి,ప్రసాద్, కాజా, కొండలు, బ్రహ్మయ్య, రమేష్, రాజు,భరత్, సీనియర్ న్యాయవాది మొండితోక ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

# నంబూరు వీరాంజనేయులు చిత్రపటానికి నివాళులు అర్పించిన మర్రి రాజశేఖర్





**యడ్లపాడు నవంబర్ 24 లక్ష్యం న్యూస్**

మండలం లోని లింగారావుపాలెం గ్రామ వాస్తవ్యులు నంబూరు వీరాంజనేయులు దశదినకర్మ సందర్భంగా వారిస్వగృహం వద్ద ఏర్పాటుచేసిన వారి చిత్రపటానికినివాళులర్పించి, కుటుంబ సభ్యుల్ని శాసన మండలి సభ్యులు మరి రాజశేఖర్ పరామర్శించరు. ఈకార్యక్రమంలో వారి వెంట ఆలోకం శ్రీనివాసరావు, మండెపూడి శ్రీనివాసరావు,నంబూరు శివరామకృష్ణ, రావూరి నాగేశ్వరరావు షేక్ మహబూబ్ సుభాని, తోకల వీర రాఘవయ్య, కనపర్తి పెద్ద సుబ్బారావు, కోయ సీతారామయ్య, నంబూరి బ్రహ్మం, మండెపూడి అప్పారావు తదితరులున్నారు.

# పీఆర్‌జీఎస్‌లో ఐదు ఫిర్యాదులు

## : నిర్ణీత గడువులో పరిష్కారం :తాసిల్దార్ కిరణ్‌కుమార్

**మాచర్ల నవంబర్ 24 లక్ష్యం న్యూస్**

ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీఆర్‌జీఎస్) కార్యక్రమంలో మొత్తం ఐదు ఫిర్యాదులు అందినట్లు తాసిల్దార్ కిరణ్‌కుమార్ తెలిపారు. ఈ సమస్యలను నిర్ణీత గడువులోగా పరిష్కరిస్తామని ఆయన స్పష్టం చేశారు.

**ప్రధాన ఫిర్యాదుల వివరాలు:**

జమ్మలమడకలో పిచ్చి చెట్ల తొలగింపు: రహదారులపై పిచ్చి చెట్లు పెరిగి ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయని, పాములు సంచరిస్తున్నందున వాటిని వెంటనే తొలగించాలని ఫిర్యాదు అందింది. 12వ వార్డులో అక్రమణలు: రోడ్లపై ఉన్న అక్రమణల తొలగింపుపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి వచ్చింది. కొప్పునూరు రోడ్ల సమస్య: కొప్పునూరులో రోడ్ల తొలగింపుపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఇతర సమస్యలు: అందిన ఫిర్యాదులలో భూవివాదాల పరిష్కారం, రోడ్లపై ఉన్న ఇతర ఆక్రమణల తొలగింపు అంశాలు ఉన్నట్లు తాసిల్దార్ కిరణ్ కుమార్ తెలిపారు. ఈ ఫిర్యాదుల వివరాలను సంబంధిత శాఖలకు పంపించామని, త్వరితగతిన సమస్యలను పరిష్కరిస్తామని తాసిల్దార్ కిరణ్‌కుమార్ హామీ ఇచ్చారు.

**ఇంటి స్థలం, రేషన్ కార్డులపై తాసిల్దార్ కీలక సూచనలు**

ఇదే సందర్భంగా, ఇల్లు లేని నిరుపేదలు ఇంటి స్థలం కోసం వెంటనే దరఖాస్తు చేసుకోవాలని తాసిల్దార్ కిరణ్‌కుమార్ సూచించారు. సచివాలయం లేదా తాసిల్దార్ కార్యాలయంలో నేరుగా ఈ దరఖాస్తులను స్వీకరించనున్నట్లు తెలిపారు. అలాగే, రేషన్ కార్డులపై కూడా ఆయన కీలక సూచన చేశారు. ఈ నెల 31వ తేదీలోపు రేషన్ కార్డు లేని వారు తప్పనిసరిగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.




ప్రభుత్వం జారీ చేసిన స్మార్ట్ రేషన్ కార్డులు ఇంకా తీసుకోని వారు వెంటనే సచివాలయం లేదా రేషన్ డీలర్‌ను సంప్రదించి తీసుకోవాలని ఆయన కోరారు.

# రైతన్నామీకోసంకార్యక్రమంలోపాల్గొన్న కామినేని సాయిబాబా

**యడ్లపాడు నవంబర్ 24 లక్ష్యం న్యూస్**

కూటమిప్రభుత్వం నూతనంగా ప్రారంభించిన రైతన్నా మీకోసం కార్యక్రమాన్ని మాజీ మంత్రి,శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు మండలంలోని బోయపాలెం గ్రామంలో మండల పార్టీ అధ్యక్షులు కామినేని సాయిబాబా ప్రారంభించి మాట్లాడుతూఏ విధమైన వ్యాపారం చేస్తే లాభాలొస్తాయని ఆలోచించినట్టు.. వ్యవసాయంలో కూడా పరిస్థితులకు తగినట్టుగా ఏ పంట వేస్తే లాభాలు వస్తాయనే ఆలోచన రైతులు చేయాలన్నారు. పత్తి, మిరప, వంటి సాంప్రదాయ పంటల సాగుతో నష్టపోతున్న రైతాంగం, నూతన పైర్ల పెంపుపై ఆలోచన చేయాలన్నారు. మారుతున్న కాలం.. ఆహారపు అలవాట్లకు అనుగుణంగా రైతులుకూడా



కొత్త పంటల సాగువైపు మొగ్గుచూపాలన్నారు. సరికొత్త విధానాలతో కొత్తపంటల్ని సాగుచేస్తే దిగుబడి, లాభాలు రెండూ రైతుల సొంతమవుతాయన్నా రు. గతంలోబియ్యం తినేవారు ఇప్పుడు కొర్రలు, అరికెలు, రాగులు వంటివి తీసుకుంటున్నారన్నారు. అపరాలు, ఉద్యాన, కూరగాయల పంటల సాగుతో ఎక్కువ లాభాలు వస్తాయని, ఆ దిశగా రైతులు వ్యవసాయ శాఖ సూచనలు పాటించాలన్నారు. స్థానిక నాయకులతో కలసి ఇంటింటికి వెళ్లి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతాంగానికి రాసిన లేఖతో పాటు, ప్రభుత్వం అమలుచేయాలనుకుంటున్న నూతన సాగువిధానాలు.. అందించే సబ్సిడీలు, ప్రోత్సాహకాలను వారికి తెలియచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు, క్లస్టలర్, యూనిట్, బూత్ ఇన్చార్జిలు, తెలుగు రైతు నాయకులు, వ్యవసాయ శాఖ అధికారులు, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# మంగళగిరిలో చేనేత కార్మికులకు

# 12 శాతం మజూరి పెంపుదల ఒప్పందం



**మంగళగిరి నవంబర్ 24 లక్ష్యం న్యూస్)**

మంగళగిరి లో చేనేత కార్మికుల మజూరి పెంచాలని ఈ నెల 12వ తేదీ చేనేత కార్మిక సంఘాల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి మాస్టర్ వీవర్స్ అసోసియేషన్, చేనేత ఉత్పత్తి మరియు విక్రయదారుల సంఘం వారికి మెమోరాండం సమర్పించి 40 శాతం మజూరి పెంచాలని డిమాండ్ చేయటం తో ఈరోజు ది 24-11-2025 సోమవారం ఉదయం 10 గంటలకు చర్చల కు రావాలని చేనేత కార్మిక సంఘాల సమన్వయ కమిటీకి మాస్టర్ వీవర్స్ అసోసియేషన్ ప్రతినిధులు తెలియజేయగా అసోసియేషన్ హాలు నందు జరిగిన నాలుగు గంటల చర్చల్లో ఇరువురి అంగీకారంతో ఇప్పుడు ఇస్తున్న మజూరిపై12 శాతం మజూరి పెంపుదలకు ఏకగ్రీవంగా ఆమోదించటంతో ఒప్పందం కుదిరింది. చేనేత ఉత్పత్తిదారులు, మాస్టర్ వీవర్స్ అసోసియేషన్ మరియు చేనేత కార్మిక సంఘాల సమన్వయ కమిటీ నాయకులు ఒప్పంద పత్రం పై సంతకాలు చేశారు. ఈ చర్చల్లో చేనేత కార్మిక సంఘాల సమన్వయ కమిటీ తరపున కన్వీనర్ పిల్లలమర్రి బాలకృష్ణ, కమిటీ ప్రతినిధులు గుత్తికొండ ధనుంజయరావు, పిల్లలమర్రి నాగేశ్వరరావు, కూరపాటి కోటేశ్వరరావు, రామనాథం పూర్ణచంద్రరావు జన్మదిన వెంకట సుబ్బారావు కవితరపు వెంకటేశ్వరరావు భీమిశెట్టి బాల తేడేరు వి దుర్గాప్రసాద్ దోకుపర్తి రామారావు బత్తుల గిరిబాబు గజవల్లి వెంకట కృష్ణారావు దొడ్డి ఈశ్వరరావు. మాస్టర్ వీవర్స్ అసోసియేషన్ చేనేత ఉత్పత్తి వస్త్ర విక్రయదారుల సంఘం తరఫున.. జొన్నాదుల వరప్రసాద రావు (మని) రావెల శివ సత్యనారాయణ, కాసుల రవి, పొట్లబత్తుని లక్ష్మణరావు, ఊట్ల సుబ్బారావు, పనిదపు వీరాస్వామి, మునగాల సీతారామస్వామి, నీలి నాగమల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. కుదిరిన ఒప్పందం ప్రకారం మజూరి ది 1-12-2025 నుండి ది30-11-207 వరకు అమలులో ఉంటుందని ఇరువురు తెలియజేశారు. చర్చలు మంచి వాతావరణంలో జరగటంతో ఇరువురు ప్రతినిధులు సంతోషం వ్యక్తం చేశారు..



# ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించిన పల్నాడు జిల్లా ఎస్పీ బి.కృష్ణా రావు ఐపిఎస్

## - ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుండి 111 ఫిర్యాదులు రాక



**నరసరావుపేట నవంబర్ 24 (లక్ష్యం న్యూస్)::**

హుజూర్ నగర్, సూర్యాపేట జిల్లా తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఒక మహిళ రొంపిచర్ల మండలం చాకలి గుంట తండా కు చెందిన అతనిని ప్రేమించి రెండు సంవత్సరముల క్రితం కులాంతర ప్రేమ వివాహం పెద్దల సమక్షంలో పెనుగంచిప్రోలు గుడిలో వివాహం చేసుకున్నట్లు, వివాహం అనంతరం వారికి ఒక ఆడ శిశువు సంతానం కలిగినట్లు, కానీ సుమారుగా ఏడు నెలల నుండి ఫిర్యాది భర్త ఫిర్యాదిని వేధిస్తూ అనేక ఇబ్బందులకు గురిచేస్తూ అసభ్యకరమైన పదజాలంతో దూషిస్తున్నట్లు, ఇంటికి సరిగా రాకుండా వేరే వారితో అక్రమ సంబంధం పెట్టుకున్నట్లు,ఫిర్యాది బంగారం కూడా తీసుకుని వెళ్లి ఇష్టారాజ్యంగా చేస్తున్నట్లు,అదేమని అడిగిన ఫిర్యాది ని దిక్కున చోట చెప్పుకోమని బెదిరిస్తున్నట్లు,ఈ విషయం గురించి గతంలో పెద్ద మనుషుల సమక్షంలో చెప్పినను అతని ప్రవర్తన మార్చుకోకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నందుకు గాను తనకు న్యాయం చేయవలసిందిగా ఫిర్యాది ఎస్పీ ని కలిసి ఫిర్యాదు ఇవ్వడం జరిగింది. ఫిర్యాది నరసరావుపేట పట్టణంలోని కాకతీయ నగర్ లో నివాసం ఉంటున్నట్లు, ఫిర్యాది ఎం సి ఏ చదివి ఉద్యోగ అవకాశం పొందక వారి తల్లిదండ్రుల తో జీవనం సాగిస్తూ పొలం పనులలో వారికి సహాయంగా ఉంటున్నట్లు,ఆ సమయంలో 9007817104 నెంబర్ నుండి గుర్తు తెలియని వారు ఫోన్ చేసి మేము ఆన్లైన్ ట్రేడింగ్ చేస్తాము, మీరు పెట్టుబడి పెడితే పెట్టిన పెట్టుబడి కి 200 రెట్లు లాభాలు పొందేలా చూస్తాము అని ఆశ పెట్టినట్లు, ఒకరోజు కాకుండా నెలలపాటు ఫోన్లు చేసేటప్పటికి ఒక రోజు వారి మాటలు నమ్మి ఫిర్యాది కి ఉన్న కుటుంబ సమస్యలు తీరుతాయి అని, మొదటగా %ా×వీజూ% కంపెనీ అని చెప్పి అకౌంట్ తెరిపించినట్లు, ఆ అకౌంట్ కు బ్యాంకుతో అనుసంధానించినట్లు ఫిర్యాది మొదటగా 3,00,000/- రూపాయలు పెట్టుబడి పెట్టగా తక్కువ సమయంలో 1,50,000/- రూపాయలు లాభం పొందినట్లు, అప్పుడు అకౌంట్లో ఉన్న డబ్బులు ఉపసంహరణకు అవకాశం ఉండటం వలన 33,000/- రూపాయలు తీసుకోవడం జరిగినట్లు, ఆ సమయంలో ఫిర్యాది అకౌంట్లో ఉన్న డబ్బులు %ా×వీజూ% కంపెనీ ఇచ్చిన అకౌంట్లకు బదిలీ చేయడం జరిగినట్లు, పెట్టుబడి రూపంలో %ా×వీజూ% కి సంబంధించిన అప్లికేషన్ డౌన్లోడ్ చేసుకుని తరచూ వాట్సాప్ చాటింగ్ ద్వారా చెప్పిన స్టాక్స్ పై పెట్టుబడి పెట్టడం జరిగినట్లు, ఆ సమయంలో ఫిర్యాది వాట్సాప్ నందు డబ్బులు రావడం కనిపించి వారి మాటలు నమ్మి ఫిర్యాది జీవనాధారమైన పొలం తాకట్టు పెట్టి 81,00,000/- రూపాయలు అంచలంచలుగా పెట్టుబడి పెట్టడం జరిగినట్లు, వారు ఇచ్చిన అకౌంట్లకు బదిలీ చేయడం జరిగినట్లు, అంతట ఫిర్యాది ఆ నగదును ఉపసంహరణకు ప్రయత్నం చేయగా ఉపసంహరణ జరగనట్లు, కంపెనీ వారిని అడుగగా వారు బదులుగా 20% కమిషన్ చార్జెస్ కడితే ఉపసంహరణ చేసుకోవడానికి కుదురుతుందని చెప్పినట్లు, అలా కొంతకాలం గడిపి చివరికి నెంబర్ బ్లాక్ చేసి గ్రూప్ నుండి డిలీట్ చేసినట్లు, కావున ఫిర్యాది కి జరిగిన మోసానికి గాను తగు న్యాయం కొరకు ఎస్పీ ని కలిసి ఫిర్యాదు చేయడం జరిగింది. రొంపిచర్ల గ్రామానికి చెందినటువంటి ఒక వ్యక్తికి సంబంధించిన యూనియన్ బ్యాంక్ ఎకౌంటు నుండి గుర్తుతెలియని వారు 2,20,000/- రూపాయలు ఎవరో గుర్తు తెలియని వారి ఖాతాకు బదిలీ అయినట్లు,ఆ ఖాతా నెంబర్ %×వ్రా-ాూా=/531620735388, ఐవజ% 1307200100016402 కు బదిలీ అయినందున ఆ అకౌంట్స్ ను గుర్తించి, నేరస్తులను గుర్తించి వారి పై చట్టపరమైన చర్యలు తీసుకొని వారి నుండి నగదు ఫిర్యాదికు ఇప్పించవలసిందిగా ఎస్పీ ని కలిసి అర్జీ ఇవ్వడం జరిగింది. రాజుపాలెం మండలం రెడ్డిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని వెంకటేశ్వర ఏసీ యాజమాన్యం వారు రైతులు పశువుల పొలాలకు వెళ్లి దారిని కబ్జా చేసినట్లు, కాలువ తీసి ముళ్ళకంచే వేయడం జరిగినట్లు, ఇదేమి అన్యాయమని గ్రామ రైతులు అడగగా ఈ చుట్టు ప్రక్కల పొలాలు, వాగు, పోరంబోకు డొంక, వరవలు అన్ని కబ్జా చేసాను అని దౌర్జన్యం చేస్తూ ఇదంతా నా భూమి అని రౌడీయిజం చేస్తున్నట్లు,నేను మీకు దారి కూడా ఇవ్వను, మీకు దిక్కున చోట చెప్పుకోమని బాహాటంగా సవాలు విసురుతున్నట్లు, కావున గ్రామ రైతులకు ఇబ్బందికరంగా మారిన వెంకటేశ్వర ఏసీ యాజమాన్యంపై చర్యలు తీసుకొని ఇబ్బందికరంగా మారిన రహదారి మార్గాన్ని సుగమం చేయవలసిందిగా రెడ్డి గూడెం రైతులు ఎస్పీ ని కలిసి అర్జీ ఇవ్వడం జరిగింది. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ప్రజలకు వారి ఫిర్యాదులను రాసి పెట్టడంలో పోలీస్ సిబ్బంది సహాయ సహాయ సహకారాలు అందించారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మర్రి రాజశేఖర్

చిలకలూరిపేట నవంబర్ 24 లక్ష్యం న్యూస్ :

పట్టణం లోని సాంబశివ నగర్ వాస్తవ్యులు మామిడి ప్రేమయ్య కుమారుని వివాహం శ్రీ కన్వెన్షన్ నందు జరుగుచుండగా ఆ వేడుకకు హాజరైన శాసనమండలి సభ్యులు శ్రీ మర్రి రాజశేఖర్ కు కుటుంబ సభ్యులు బంధుమిత్రులు ఘన స్వాగతం పలికారు. నూతన వధూవరులు లెనిన్ పూర్ణచంద్- కీర్తి ప్రియా లను శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేశారు.



# అనధికార హోల్ సేల్

## కూరగాయల మార్కెట్ వ్యాపారులపై చర్యలు తప్పవు










గుంటూరు నవంబర్ 24 (లక్ష్యం న్యూస్) బైబస్ రోడ్ లో ఎటువంటి అనుమతులు లేకుండా మరోసారి హోల్సేల్ కూరగాయల మార్కెట్ నిర్వహిస్తున్న వ్యాపారుల పైన, స్థల యజమాని పైన చట్టపరమైన చర్యలు తప్పవని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు హెచ్చరించారు, సోమవారం మున్సిపల్ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదులు స్వీకరించారు, ఈ సందర్భంగా బస్టాండ్ కుడలిలోని కొల్లి శారద హోల్సేల్ కూరగాయల మార్కెట్ నూతన దుకాణదారుల సంఘం నేతలు కాకుమాను పున్నారావు, లింగం శెట్టి దుర్గాప్రసాద్ ,తాండవ కృష్ణ తదితరులతో కలిసి నగర కమిషనర్ను కలిశారు. తాము ఇటీవల కొల్లి శారద హోల్సేల్ కూరగాయల మార్కెట్ దుకాణాల వేలంపాటలో పాల్గొని లక్షలాది రూపాయలు పెట్టి షాపులు దక్కించుకున్నామన్నారు. అయితే అంతకుముందు పాతవారు నగర శివారులోని బైపాస్ రోడ్డు వద్ద అనధికారికంగా హోల్సేల్ మార్కెట్ ఏర్పాటు చేసి తమ వద్దకు రైతులు, కూరగాయలు రాకుండా చేసి, తీవ్రంగా నష్టపరిచారు అన్నారు. దాంతో తాము నగరపాలక సంస్థను, హైకోర్టును ఆశ్రయించి అక్కడి మార్కెట్ను నిలుపుదల చేయించామన్నారు .అయితే తాజాగా కొందరి రాజకీయ నాయకుల అండదండలతో పాత వ్యాపారులు మరోసారి బరితెగించి ,బైపాస్ రోడ్డు లోని సమీపంలోమూడు ఎకరాల ప్రైవేట్ స్థలాన్ని లీజుకు తీసుకొని హోల్సేల్ మార్కెట్ పెట్టి ,తమను మరోసారి నష్టపరుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇటీవల జరిగిన వేలం పాటల్లో తాము లక్షలాది రూపాయలు పెట్టి కొల్లిశారద హోల్సేల్ మార్కెట్ లో దుకాణాలను కైవసం చేసుకున్నామన్నారు. దాంతో కక్ష కట్టిన పాత దుకాణదారులుకొందరి స్వార్థ రాజకీయ నాయకుల అండదండలతో బైపాస్ రోడ్ లోని ఒక ప్రాంతంలో నూతన కూరగాయల హోల్ సేల్ మార్కెట్ను ప్రారంభించారన్నారు. అనంతరం కొల్లి శారద మార్కెట్ కు రైతులు, కూరగాయల లోడ్లురాకుండా చేసి, తమను ,తమ వ్యాపారాన్ని తీవ్రంగా నష్టపరిచి ఆర్థికంగా ఇబ్బందులు పాలు చేస్తున్నారన్నారు.ఈ నేపథ్యంలో తాము నగరపాలక సంస్థను ,న్యాయస్థానాన్ని ఆశ్రయించి బైపాస్ రోడ్డు హోల్సేల్ మార్కెట్ను నిలుపుదల చేయించామన్నారు, అయితే తాజాగా మరోసారి వారు రెచ్చిపోయి బరితెగించి, అక్కడికి సమీపంలోని మూడు ఎకరాల ప్రైవేటు స్థలంలో మరోసారి హోల్సేల్ కూరగాయల మార్కెట్ను ప్రారంభించి తమకు, నగరపాలక సంస్థకు న్యాయస్థానానికి సవాల్ విసిరారని అన్నారు,తమతో పాటు అటు కార్పొరేషన్ అనుమతులు తీసుకోకుండాకోట్లాది రూపాయలు నష్టం కలిగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.సోమవారం వారు నిరసన ప్రదర్శన నిర్వహించారు.తమకు న్యాయం చేయాలని బైపాస్ రోడ్డు మార్కెట్ ను సత్వరమే నిలుపుదల చేయాలని కమిషనర్ను, అదనపు కమిషనర్ను అభ్యర్థించారు. కార్పొరేషన్ గ్రీవెన్స్ డే లో ఫ్లెక్సీ బ్యానర్ ప్రదర్శించారు. ఈ నేపథ్యంలో వ్యాపారుల సాధక బాధలను ఆలకించిన కమిషనర్ వారికి భరోసా ఇచ్చారు. అనధికారికంగా హోల్సేల్ మార్కెట్ నిర్వహిస్తున్న వ్యాపారుల పైన, స్థల యజమాని పైన కఠిన చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. వ్యాపారుల నష్టపరచడమే కాకుండా తమ కార్పొరేషన్ ఆదాయానికి సైతం గండి కొడుతున్న బైపాస్ రోడ్డు హోల్సేల్ కూరగాయల వ్యాపార. నిర్వాహకులను ఉపేక్షించేది లేదని కమిషనర్ పులి శ్రీనివాసులు హెచ్చరించారు

## బ్రాహ్మణులపై కించపరిచేలా పాటలు పాడిన వారిపై

# తగు చర్యలు తీసుకోవాలి..




**బాపట్ల రూరల్ నవంబర్ 23 ( లక్ష్యం న్యూస్)**

బ్రాహ్మణులను కించపరిచే విధంగా పాటలు పాడుతున్న పల్లవోలు రమణ మరియు, జీ.డి నరసయ్య ,%aు%భారత నాస్తిక సమాజం సభ్యులపై, క్రిమినల్ కేసు నమోదు గురించి. సోమవారం బాపట్ల పోలీస్ స్టేషన్ లో బాపట్ల టౌన్ సిఐ రాంబాబు కంప్లైంట్ ఇవ్వడం జరిగింది అని అన్నారు. దీని మీద వారు స్పందించి తగు చర్యలు తీసుకుంటానని చెప్పని వారు హామీ ఇచ్చారు.వారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపుకుంటూ దుర్గాప్రసాద్ శాస్త్రి బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ బాపట్ల ఈ కార్యక్రమంలోచివుకుల వంశీ వల్లభ శర్మ కొలను మోహన శ్రీనివాస్అ,ల్లూరి నాగరాజు,చుండూరి సాయి,చందు,వినుకొండభార్గవ,పట్నం శరవణ ఉన్నారు.

## జిల్లా ఎస్పీ ని మర్యాదపూర్వకంగా కలిసిన సబ్ ఇన్స్పెక్టర్లు.



మచిలీపట్నం నవంబర్ 24 లక్ష్యం న్యూస్:సాధారణ బదిలీల్లో భాగంగా జిల్లాలో పలు పోలీస్ స్టేషన్లలో నూతన ఎస్సైలుగా బాధ్యతలు స్వీకరించిన మోపిదేవి పోలీస్ స్టేషన్ ఎస్ఐ %ూ% .గౌతమ్ కుమార్ గారు , చల్లపల్లి పోలీస్ స్టేషన్ ఎస్ఐ %ఖ.% దాస్ గారు, కూచిపూడి పోలీస్ స్టేషన్ ఎస్ఐ %ూ% . శిరీష గారు బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లా ఎస్పీ శ్రీ వి. విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ గారిని మర్యాదపూర్వకంగా కలిశారు.

**బాధ్యతలు స్వీకరించిన సబ్ ఇన్స్పెక్టర్లను ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ...**

నూతన ప్రదేశంలో బాధ్యతలను స్వీకరించి, శాంతి భద్రతల పరిరక్షణకు, ప్రజా సమస్యల పరిష్కారానికి, నేర నియంత్రణకు తమదైన పాత్రను పోషిస్తూ, అవినీతికి తావు లేకుండా అసాంఘిక శక్తులను అణిచివేయడంలో కీలకంగా వ్యవహరించాలని, ఎప్పటికప్పుడు ముందస్తు సమాచారాన్ని సేకరించుకొని ప్రణాళికలు రూపొందించాలని, విధి నిర్వహణలో అత్యుత్తమ ప్రతిభ కనబరచాలని తెలిపారు.

# విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు ప్రభుత్వం బాటలు




**విజయవాడ నవంబర్ 24 లక్ష్యం న్యూస్**

విద్యార్థుల భవిష్యత్తును బలోపేతం చేసేందుకే విలువల విద్యా సదస్సువిలువలతో విద్యను సమన్వయం చేస్తూ మంత్రి నారా లోకేష్ ముందడుగుమంత్రి నారా లోకేష్, రాష్ట్ర ప్రభుత్వ నైతిక విలువల సలహాదారులు బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు కి స్వాగతం పలికిన ఎంపీ కేశినేని శివనాథ్ విజయవాడ : విద్య తో పాటు, నైతిక విలువలు విద్యార్థులలో పెంపొందించి వారి బంగారు భవిష్యత్తు కోసం రాష్ట్ర ప్రభుత్వం బాటలు వేస్తుందని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. రాష్ట్ర విద్యా శాఖ ఆధ్వర్యంలో సోమవారం తుమ్మలపల్లి కళాక్షేత్రం లో ఏర్పాటు చేసిన రాష్ట్ర ప్రభుత్వ నైతిక విలువల సలహాదారులు బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు ప్రవచన కార్యక్రమం విలువల విద్యా సదస్సు-2025 కార్యక్రమంలో ఎంపీ కేశినేని శివనాథ్ పాల్గొన్నారు. రాష్ట్ర విద్య,ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్, రాష్ట్ర ప్రభుత్వ నైతిక విలువల సలహాదారులు బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు లకు ఎంపీ కేశినేని శివనాథ్,ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు, కలెక్టర్ లక్ష్మీశాల తో పాటు ఇతర ప్రభుత్వాధికారులు స్వాగతం పలికారు. విద్యార్థుల్లో నైతికత, ధార్మికత, మానవీయ విలువలను పెంపొందించాల్సిన అవసరం పై చాగంటి కోటేశ్వరరావు చేసిన ప్రవచనం విద్యార్థుల్లో నైతిక విలువలు పెరగటానికి ఎంతో దోహదపడిందని ఎంపీ కేశినేని శివనాథ్ అభిప్రాయ పడ్డారు. చాగంటి లోతైన ఆలోచనలు, సదాచార పాఠాలు యువతలో నైతికతను పెంపొందించేందుకు మార్గదర్శకంగా నిలిచాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో , విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో విద్యార్థుల మనోభావాలను పునర్నిర్మించడంలో ప్రభుత్వం ఎంతో బాధ్యతగా వ్యవహరిస్తుందన్నారు. విద్యార్థులకుపాఠ్య పుస్తకాలతో పాటు మనసును తీర్చిదిద్దే సద్గుణాలు నేర్పించాలనే ఉద్దేశ్యంతో ఈ సదస్సు ఏర్పాటు చేసిన మంత్రి నారా లోకేష్ కి కృతజ్ఞతలు తెలిపారు. సమాజ నిర్మాణంలో విద్యార్థుల పాత్ర ఎంతో ముఖ్యమని, వారికి సత్సంకల్పాలు, సన్మార్గం చూపే ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, నాయకులు మరింత బాధ్యతతో ముందుకు రావాలని తన ప్రవచనంతో తెలియజెప్పిన రాష్ట్ర ప్రభుత్వ నైతిక విలువల సలహాదారులు బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టభిరామ్, గొట్టుముక్కల రఘురామరాజు ఆంధ్రప్రదేశ్ బిల్డింగ్స్ %a% కన్‌స్ట్రక్షన్స్ వర్కర్స్ అడ్వైజరీ కమిటీ చైర్మన్ గొట్టుముక్కల రఘురామరాజు, విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్, పాఠశాల విద్యాశాఖ కమిషనర్ విజయరామరాజు, సమగ్ర శిక్ష స్టేట్ ప్రాజెక్ట్ డైరక్టర్ బి.శ్రీనివాసరావు లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# 605 సమ్మె శిబిరంలో ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతున్న

## సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు డి.శివ కుమారి







- 455 కలెక్టరేట్ వద్ద నిరసన ప్రదర్శనలో సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులు
- హెచ్ఆర్ పాలసీ, ఎంటిఎస్ అమలు చేయాలంటూ పోరాట దీక్ష పేరుతో సమగ్ర శిక్షా ఉద్యోగుల నిరసన
- ధర్నా చౌక్ వద్ద నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీ
- సమస్యలు పరిష్కరించాలని కలెక్టరేట్ లో వినతి

**నరసరావుపేట నవంబర్ 24 (లక్ష్యం న్యూస్)::**

ప్రభుత్వ విద్యా రంగంలో తక్కువ వేతనాలతో విశేష సేవలు అందిస్తున్న సమగ్ర శిక్షా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి టిడిపి కూటమి ప్రభుత్వం చొరవ చూపాలని కోరుతూ పోరాట దీక్ష పేరిట సమగ్ర శిక్షా ఉద్యోగులు సోమవారం నిరసన చేపట్టారు. నరసరావుపేట లోని ధర్నా చౌక్ వద్ద చేపట్టిన నిరసననకు సంఘీభావం తెలిపిన సిఐటియు పల్నాడు జిల్లా ఉపాధ్యక్షురాలు డి.శివ కుమారి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఎన్నికల సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నాడన్నారు. టిడిపి కూటమి గెలుపులో కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు కీలకపాత్ర పోషించారన్నారు. ఏపి సమగ్ర శిక్షా కాంట్రాక్ట్-ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్, జెఏసి పిలుపు మేరకు నిరసన చేపట్టామని సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట్ అన్నారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 25 వేల మందికి పైగా ఉద్యోగులు సమగ్ర శిక్షా అభియాన్ లో చాలి చాలని వేతనాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. 6 ఏళ్ల నుండి వేతనాలు పెంచలేదని ఇప్పటికి అనేక మార్లు నిత్యావసరాల ధరలు విపరీతంగా పెరిగాయన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర దాటినా తమ సమస్యలు పట్టించుకోకుండా తమను నిర్లక్ష్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగ భద్రత లేక,వేతనాలు పెరగక, సరైన హెచ్ఆర్ విధానం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. హెచ్ఆర్ పాలసీ, మినిమం ఆఫ్ టైం స్కేల్ అమలు,వేతనాల పెంపు,సమయానికి చెల్లింపులు, ఏళ్ల తరబడి పని చేస్తున్న ఉద్యోగులను రెగ్యులరైజ్ చేసి, 62 ఏళ్లకు వయో పరిమితి పెంపు,ఇపిఎఫ్, గ్రాడ్యుటీ,పెన్షన్, ఆరోగ్య బీమా మెడికల్ సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షులు సాంబశివరావు, జిల్లా ఉపాధ్యక్షులు పచ్చవ రామకృష్ణ మాట్లాడుతూ సి.డబ్ల్యు.ఎస్.ఎన్ విద్యార్థులకు ఏడాది పొడవునా ఫిజియోథెరపిస్టులు- ఆయా సేవలను సమర్థవంతంగా వినియోగించాలన్నారు. డి.ఎస్. సి ప్రభుత్వ రెగ్యులర్ పోస్టుల నోటిఫికేషన్లలో సమగ్ర శిక్షా ఉద్యోగులకు తగిన సర్వీస్ వెయిటేజ్, 21 రోజుల సమ్మె కాలపు ఒప్పందాలు అమలు చేయాలన్నారు. అనంతరం ధర్నా చౌక్ వద్ద నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించి కలెక్టరేట్ వద్ద నిరసన ప్రదర్శన చేపట్టి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు.దీర్ఘకాలంగా నెలకొన్న తమ సమస్యల పరిష్కారం కోసం వచ్చే నెల 10 న సంఘం రాష్ట్ర వ్యాప్త పిలుపు మేరకు ఛలో విజయవాడకు పిలుపునిచ్చిన నేపథ్యంలో సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఉద్యోగులు ఖాసిం వలి, మంజుషా, సుబ్బాయమ్మ, రజిని, జయప్రకాష్, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ఒగ్గు కథకు

# అంతర్జాతీయ కీర్తిని ఆర్జించి పెట్టిన

# జానపద వైతాళికుడు మిద్దె రాములు

**- నేడు ఒగ్గు కథ పితామహుడు మిద్దె రాములు వర్ధంతి**

లక్ష్యం న్యూస్:ఒగ్గు కథ అంటే మిద్దె రాములు.. మిద్దె రాములు అంటేనే ఒగ్గు కథ. ఆయన గజ్జె కట్టి ఆడితే యూవత్ తెలంగాణ ఉర్రూతలూగింది. ఆ పల్లెపదాల పాటగాడి గొంతు గట్లమీదుగా సాగి పంట పొలాలను స్పృశించేది. తంగేడు పూలు తలలూపుతూ స్వాగతం పలికితే... పల్లెలు, తండాలు పరవశించిపోయేవి. ఒగ్గుకథ మూలవాసంగా నిలిచిన 'మిద్దె' నేటితరం కళాకారులకు చరిత్రగా మిగిలారు. అక్షరజ్ఞానం లేకున్నా.. ఆశుకవిగా ఆయన తరతరాలకు చెరగని సాంస్కృతిక సంపదగా నిలిచిపోయారు. గ్రామీణ ఒగ్గు కథకు అంతర్జాతీయ కీర్తిని ఆర్జిం చి పెట్టిన జానపద వైతాళికుడు ఆయన. బాల్యం నుంచే పాట...రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మండలం హన్మాజీపేటకు చెందిన మిద్దె రాములు గొల్ల-కుర్మ కులస్తుడు కాకపోయినా ఒగ్గుకథకు అంకితమయ్యారు. ఒగ్గుకథకు పితామహుడిగా మన్ననలు పొందారు. నేటితరం కళాకారులకు స్ఫూర్తిగా నిలిచారు. 1942లో రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మండలం హన్మాజిపేట గ్రామంలో జన్మించిన మిద్దె రాములు ఐదుగురు సోదరుల్లో చిన్నవాడు. చిన్ననాటి నుంచే ఒగ్గుకథపై మమకారం పెంచుకున్న మిద్దెరాములు స్వయంకృషితో ఒగ్గుకథను ఆకళింపు చేసుకున్నారు. ప్రదర్శనలు ఇవ్వటం మొదలుపెట్టారు. గీతకార్మిక కుటుంబంలో పుట్టిన రాములు ప్రపంచవ్యాప్తంగా ఒగ్గుకథ ప్రదర్శనలిచ్చి తన ప్రతిభను చాటుకున్నారు.50 ఏండ్లుగా ఒగ్గుకథ ప్రయాణంతెలంగాణ వాడుకభాషలో 50 ఏండ్లుగా ఒకే బృందంతో డోలు, తాళం, జగ్గు, కంజర వాయిద్యాలు మోగింపజేస్తూ ఎల్లమ్మకథ, బాలనాగమ్మకథ, దేశింగురాజు కథ, సారంగధరకథ, గంగగౌరీ, ఐదు మల్లెపూల కథలను ఒగ్గుకథలుగా చెప్పారు మిద్దె రాములు. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు అర్థమయ్యే రీతిలో ఇక్కడి ప్రజల భాషతో సాగే ఈ కథల మధ్యలో జానపద గేయాల్ని ఆలపిస్తూ, హాస్య వ్యంగ్యోక్తులు వేస్తూ కథను రసవత్తంగా రక్తికట్టించడం రాములు అలవర్చుకున్న కళ. నిరక్షరాస్యుడైన రాములుకు తెలంగాణ భాష, పౌరాణిక గాథలపై మంచి పట్టుండేది. ప్రాచీన పురాణాలు, చారిత్రక గాథలే కాకుండా తన కథ ద్వారా సామాజిక చైతన్యాన్ని రేకెత్తించే విధంగా కథలు చెప్పడం మిద్దెరాములు ప్రత్యేకత. తెలంగాణ ఉద్యమం లో బోనం నృత్యంతో ఉర్రుతలూగించారు. అపురూపం బోనం నాట్యంతెలంగాణ సంస్కృతీ సంప్రదాయలకు నిలువెత్తు నిదర్శనం గ్రామదేవతలకు సమర్పించే బోనం. నెత్తిన బోనమెత్తుకుని వడివడిగా నడువగలడం నేర్పుతో కూడిన ఘట్టం. ఈ పక్రియను తన జానపద కళారూపంగా మలుచుకున్నారు మిద్దె రాములు. ఒగ్గుకథ శ్రోతలను మంత్రముగ్ధుల్ని చేస్తూ ఆయన అలవోకగా బోనం ప్రదర్శన ఇచ్చేవారు. నెత్తిన ఎత్తిన బోనంపై నిలిపిన జ్యోతి ఆరకుండా



బోనంతో సహా నేలపై పడుకుని రూపాయి నాణాన్ని నోటితో తీసే ఘట్టం ప్రేక్షకులను తన్మయత్వానికి గురిచేసేది. అలాగే బోనం తలపైన పెట్టుకోని నృత్యం చేయడం, ఎగురుతూ పొర్లుదండాలు చేసే ఘటన చూస్తే ఒళ్లు జలదరిస్తుంది. హైదరాబాద్ భాగమతి మైదానంలో జరిగిన తెలంగాణ ఉద్యమ సభలో మిద్దెరాములు ఎత్తిన బోనం ధూంధాం వేదికను ఉర్రూతలూగించింది. ఉద్యమ కెరటమై నిలిచింది. 1990లో మారిషస్‌లో జరిగిన తెలుగు మహాసభల్లో ఆయన ఒగ్గుకథ వినిపించారు. 2010 నవంబర్ 25న ఆయన కన్నుమూశారు. ఒగ్గుకథ ఉన్నంతకాలం ఆయన పేరు ఉంటుందనడంలో సందేహం లేదు.